మా అక్షరాలు - నిజాల నిప్పుకణికలు

# ప్రజా మంటలు

తెలంగాణ జాతీయ దినపత్రిక

సంపుటి : 5 పేజీలు - 8
సంచిక : 124 వెల - రూ 5:00

Email: prajamantalu@gmail.com www.prajamantalu.com ఎడిటర్: సిహెచ్.వి. ప్రభాకర్ రావు

Published From Jagithyal, Circulated to Jagtial, Jangaon,Jayashankar Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnag. Medak,Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla,Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yad.

మంగళవారం 06 ఆగష్టు 2024

## నిండుకుండలా నాగార్జు సాగర్



- ఆరు గేట్లు ఎత్తి దిగువకు నీటి విడుదల

నల్లగొండ,ఆగస్ట్5 (ప్రజా మంటలు):

ఎగువన భారీ వర్షాలతో కృష్ణానది పరవళ్లు తొక్కుతున్నది. మిగతా 2లో..

# సైన్యం చేతుల్లోకి బంగ్లాదేశ

### ప్రధానిని రాజీనామాచేయాలన్న ఆర్మీ చీఫ్

### తప్పించుకుని ప్రవాసంలోకి వెళ్లిన ప్రధాని హసీనా



ఢాకా,ఆగస్ట్5 (ప్రజా మంటలు):

బంగ్లాదేశ్‌లో చోటుచేసుకున్న హింసాత్మక ఘటనలతో పరిస్థితి చేజారింది. దాంతో సైన్యం రంగంలో దిగింది. దేశం మొత్తం దాని నియంత్రణలోకి వచ్చింది. ఆర్మీ చీఫ్ వాకర్-ఉజ్-జమాన్ దేశ ప్రజలను ఉద్దేశించి ప్రసంగిస్తూ.. త్వరలో తాత్కాలిక ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తామని వెల్లడించారు. నిరసనకారులు హింసామార్గాన్ని విడనాడాలని పిలుపునిచ్చారు. దీనికి ముందు షేక్ హసీనాకు ఆర్మీ అల్టిమేటం ఇచ్చినట్లు తెలుస్తోంది. ఆమె పదవి నుంచి దిగిపోయేందుకు 45 నిమిషాల సమయం ఇచ్చినట్లు పలు వార్తా కథనాలు పేర్కొన్నాయి. ఈ క్రమంలోనే రాజీనామా చేసి, సురక్షిత ప్రాంతానికి వెళ్లిపోయినట్లు సమాచారం. ఇదిలా ఉంటే.. త్రిపుర రాజధాని అగర్తలకు హసీనా చేరుకున్నారని తెలుస్తుంది. అక్కడి నుంచి లండన్‌కు వెళ్లనున్నారని సమాచారం. ఈ పరిణామాల వేళ.. బంగ్లాదేశ్ ప్రధాని షేక్ హసీనా కుమారుడు సాజీద్ వాజెద్ జాయ్ ఫేస్‌బుక్‌లో పోస్టు పెట్టారు. అధికారాన్ని చేజిక్కించుకోవాలని యత్నించే ప్రతిఒక్కరిని అడ్డుకోవాలని సైన్యాన్ని కోరారు. ప్రజలను, ఈ దేశాన్ని సురక్షితంగా ఉంచడం మీ బాధ్యత. ఎన్నిక కాని ప్రభుత్వం అధికారంలో కూర్చోవడానికి ఒక్క నిమిషం కూడా అనుమతించొద్దు. ప్రధానిని గద్దె దించితే మనం సాధించిన అభివృద్ధి అంతా మట్టిలో పోసినట్టవుతుంది. తిరిగిమళ్లీ పుంజుకోలేదు. మనం అలాంటి పరిస్థితిని కోరుకోం అని ఫేస్‌బుక్‌లో పోస్టు పెట్టారు. ఆయన ప్రధానికి ఇన్ఫర్మేషన్ అండ్ కమ్యూనికేషన్ టెక్నాలజీ అడ్వైజర్‌గా పనిచేస్తున్నారు.





## బంగ్లా పరిణామాలతో భారత్ అప్రమత్తం

### సరిహద్దుల్లో బలగాల మొహరింపు

### ఢాకాకు విమాన, రైలు సర్వీసుల నిలిపివేత

### హసీనా ఇంటిని దోచేసిని ఆందోళనకారులు

ఢాకా,ఆగస్ట్5 (ప్రజా మంటలు):

బంగ్లాదేశ్ లో రిజర్వేషన్ ఆందోళన పతాక స్థాయికి చేరుకోవడం, ప్రధాని షేక్ హసీనా అధికార నివాసంపై ఉవ్వెత్తున ఆందోళనకారులు దాడి చేయడం, దీనికి కొద్ది క్షణాలకు ముందే ఆమె తన పదవికి రాజీనామా చేసి సి-130 ఆర్మీ ఎయిర్‌క్రాఫ్ట్‌లో దేశం విడిచిపెట్టడం వంటి పరిణామాలు శరవేగంగా చోటుచేసుకున్న క్రమంలో ఆర్మీ చీఫ్ వాకరుజ్జమాన్ దేశంలో సైనికపాలన ప్రకటించారు. విపక్ష పార్టీలతో సంప్రదించి దేశంలో మధ్యంతర ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్నట్టు ప్రకటించారు. మరి కాసేపట్లోనే అధ్యక్షుడు మహ్మద్ షహబుద్దీన్‌ను కలుసుకోనట్టు తెలిపారు. ప్రజలంతా హింసకు దూరంగా ఉండాలని టీవీలో దేశ ప్రజలను ఉద్దేశించి పిలుపునిచ్చారు. బంగ్లాదేశ్ ఆర్మీ చీఫ్‌గా జూన్ 23న వాకరుజ్జమాన్ (58) బాధ్యతలు చేపట్టారు. మూడేళ్ల పాటు పదవీ కాలంలో ఉంటారు. ఢంకాలో 1966లో ఆయన జన్మించారు. జనరల్ మహమ్మద్ ముస్తఫిజుర్ రెహ్మాన్ కుమార్తెను వివాహమాడారు. ముస్తఫిజుర్ రెహ్మాన్ 1997 నుంచి 2000 వరకూ ఆర్మీ చీఫ్‌గా పనిచేశారు. వాకరుజ్జమాన్ డిఫెన్స్ స్టడీస్‌లో మాస్టర్ డిగ్రీ చేశారు. నేషనల్ యూనివర్సిటీ ఆఫ్ బంగ్లాదేశ్ పూర్వవిద్యార్థి కూడా. లండన్ కింగ్స్ కాలేజీ డిఫెన్స్ స్టడీస్‌లో ఎంఏ చేశారు. దేశ ఆర్మీ చీఫ్‌గా పగ్గాలు చేపట్టానికి ముందు ఆరు నెలలు చీఫ్ ఆఫ్ జనరల్ స్టాఫ్‌గా పనిచేశారు. మూడు దశాబ్దాల కెరీర్‌లో ఆయన షేక్ హసీనాతో సన్నిహితంగా పనిచేశారు. పీఎంఓ కింద పనిచేసే ఆర్మ్డ్ ఫోర్సెస్ మిగతా 2లో..



## ఢిల్లీ మద్యం కేసులో కేజ్రీకి చుక్కెదురు

### సిబిఐ అరెస్ట్‌ను సమర్థించిన కోర్టు

న్యూఢిల్లీ, (ప్రజా మంటలు):

మద్య విధానం కుంభకోణంలో ఢిల్లీ సీఎం, ఆప్ కన్వీనర్ అరవింద్ కేజీవ్రాల్ కు చుక్కెదురైంది. మద్యం విధానంలో అక్రమాలపై సీబీఐ అరెస్టును సమర్థించింది. తన అరెస్ట్‌ను సవాలు చేస్తూ కేజీవ్రాల్ పిటిషన్ దాఖలు చేయగా.. జస్టిస్ నీనా బన్సల్ కృష్ణ నేతృత్వంలోని ధర్మాసనం ఆ పిటిషన్‌ను కొట్టి వేసింది. సరైన కారణం లేకుండా అరెస్ట్ జరిగిందనడానికి తగిన ఆధారాలు లేవని పేర్కొంది. బెయిల్ కోసం చేసుకున్న దరఖాస్తునూ కొట్టి వేసింది. అయితే, బెయిల్ కోసం ట్రయల్ కోర్టుకు దరఖాస్తు చేసుకోవాలని సూచించింది. ఢిల్లీ మద్యం విధానం మిగతా 2లో..

### పాలీట్రిక్స్

పోటెత్తిన వరదలు
కరువైన చర్యలు ,
తడిసి ముద్దయిన
తెలుగు రాష్ట్రాలు !

'రైతన్న'ల పరిస్థితి
అగమాగం 'అయ్య'లు ,
తక్షణమే తీసుకోండి
'సహాయక' నిర్ణయాలు !

- న్యాలకంటి నారాయణ
9346200066

## సమయపాలన లేని డాక్టర్లు

### ఆగ్రహం వ్యక్తం చేసిన మంత్రి సురేఖ



వరంగల్,ఆగస్ట్5 (ప్రజా మంటలు):

డాక్టర్లు సమయపాలన పాటించడం లేదని మంత్రి కొండా సురేఖ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆసుపత్రి సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని గరం అయ్యారు. వారిపై శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని అదేశించామని తెలిపారు. వరంగల్ లోని ప్రాంతీయ కంటి ఆస్పత్రిని పరిశీలించారు మంత్రి. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఐ బ్యాంక్ వృధగా ఉంటుందని ప్రొఫెసర్ కొరత ఉందని చెప్పారు. వైద్య పరికరాల కొరత ఉందని తెలిపారు. నిర్లక్ష్యంగా వ్యవహరించిన వారిపై చర్యలు తీసుకుంటామని చెప్పారు మంత్రి. ఆస్పత్రిలో రోగులకు అందుతున్న సేవలపై ఆరా తీశారు. ఆస్పత్రిలోని రికార్డులను పరిశీలించారు. ఆరోగ్యశ్రీ సిబ్బంది షోకాజ్ నోటీసులు అందించాలని మంత్రి కొండా సురేఖ సూచించారు.

## డెత్ సెంటర్లుగా ఢిల్లీ కోచింగ్ సెంటర్లు

### ముగ్గురు విద్యార్థుల దుర్మరణం ఘటనపై విచారణ

### కేంద్రం, ఢిల్లీ ప్రభుత్వాలకు సుప్రీం నోటీసులు



న్యూఢిల్లీ, (ప్రజా మంటలు):

దేశ రాజధాని ఢిల్లీలో ఓ కోచింగ్ సెంటర్ బేస్‌మెంట్‌లోకి వరద పోటెత్తి ముగ్గురు విద్యార్థులు మృతి చెందిన ఘటన సంచలనంగా మారింది. ఈ వ్యవహారాన్ని సుమోటోగా స్వీకరించిన సుప్రీం కోర్టు తీవ్ర వ్యాఖ్యలు చేసింది. దీనిపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేసిన న్యాయస్థానం.. అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేసింది. కేంద్రం, ఢిల్లీ ప్రభుత్వాలకు నోటీసులు జారీ చేసింది. కోచింగ్ సెంటర్లను నియంత్రించడంలో అధికారులు విఫలమయ్యారని మండిపడింది. ఐఏఎస్ కావాలనే లక్ష్యంతో ఢిల్లీకి వచ్చిన విద్యార్థుల జీవితాలతో ఆడుకుంటున్నారు. నగరంలోని కోచింగ్ సెంటర్లు డెత్ ఛాంబర్‌లుగా మారాయి. వాటిని సక్రమంగా నిర్వహించడంలో అధికారులు నిర్లక్ష్యం వహించారు. ఈ ఘటన అందరి కళ్లు తెరిపించింది' అంటూ జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ ఉజ్జల్ భూయాన్‌లతో కూడిన ధర్మాసనం మిగతా 2లో..

## హైదరాబాద్‌లో కాగ్నిజెంట్ కొత్త సెంటర్

### 10 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో క్యాంపస్

### దాదాపు 15 వేల మంది యువతకు ఉద్యోగాలు

### అమెరికాలో సీఎం రేవంత్‌తో కంపెనీ సిఇవో చర్చలు



హైదరాబాద్, (ప్రజా మంటలు):

ప్రపంచ స్థాయిలో ఐటి రంగంలో పేరొందిన కాగ్నిజెంట్ కంపెనీ తెలంగాణలో భారీ విస్తరణ ప్రణాళికకు ముందుకు వచ్చింది. హైదరాబాద్‌లో దాదాపు 15 వేల మంది ఉద్యోగులకు పని కల్పించేలా కొత్త సెంటర్ నెలకొల్పనున్నట్లు ప్రకటించింది. ఇరవైవేల మంది ఉద్యోగులు ఉండేలా పది లక్షల చదరపు అడుగుల స్థలంలో ఈ సెంటర్ ను స్థాపించనుంది. అమెరికా పర్యటనలో ఉన్న

## ప్రజా నాడి





# హసీనాకు భారత్ రక్షణ..!! ప్రధాని మోడీ అత్యవసర భేటీ

### పరిస్థితులను వివరించిన విదేశాంగ మంత్రి జయశంకర్



న్యూఢిల్లీ, (ప్రజా మంటలు):

బంగ్లాదేశ్‌లో అల్లర్ల కారణంగా దేశం విడిచిపెట్టి భారత్ చేరుకున్న బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనాతో నేషనల్ సెక్యూరిటీ అడ్వయిజర్ అజిత్ దోవల్, భారత మిలటరీ సీనియర్ అధికారులు భేటీ అయ్యారు. హిండన్ ఎయిర్ బేస్‌లో ఉన్న ఆమెకు రక్షణ కల్పించే విషయమై ఆమెతో మాట్లాడారు. ఇండియన్ ఎయిర్ ఫోర్స్, భారత నిఘా ఏజెన్సీ సంస్థలు ఆమెను హిండన్ ఎయిర్ బేస్ నుంచి మరింత సురక్షిత ప్రాంతానికి తరలించాలని నిర్ణయించాయి. షేక్ హసీనా ఆశ్రయం కోరుతూ భారత్‌కు రావడంతో భారత విదేశాంగ మంత్రి ఎస్ జయశంకర్ ప్రధాని మోదీని కలిశారు. బంగ్లాదేశ్‌లో తాజా పరిస్థితులను ప్రధానికి ఆయన వివరించారు. అయితే.. షేక్ హసీనాను భారత ప్రధాని మోదీ కలిసి మాట్లాడతారో, లేదో మిగతా 2లో..



## జమ్మూకాశ్మీర్‌లో ఎన్నికలు నిర్వహించండి

### కేంద్రానికి ఖర్గే డిమాండ్

న్యూఢిల్లీ, (ప్రజా మంటలు):

జమ్మూకశ్మీర్‌లో ఎన్నికలు నిర్వహించాలని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే డిమాండ్ చేశారు. ఎన్నికల నిర్వహణలో నిర్లక్ష్యంపై కేంద్ర ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. సుప్రీంకోర్టు నిర్దేశిరచిన గడువు ప్రకారం జమ్మూకశ్మీర్‌లో ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. తద్వారా అక్కడి ప్రజలు తమ నాయకులను ఎన్నుకుంటారని తెలిపారు. జమ్మూకశ్మీర్‌లో మిగతా 2లో..



## కవిత రెగ్యులర్ బెయిల్ విచారణ

### 7కు వాయిదా వేసిన రౌస్ అవెన్యూ కోర్టు

న్యూఢిల్లీ, (ప్రజా మంటలు):

దేశ వ్యాప్తంగా పెను సంచలనం సృష్టించిన ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఇప్పట్లో తీహార్ జైలు నుంచి బయటికి వచ్చే మార్గాలు ఏ మాత్రం కనిపించట్లేదు. ఇప్పటికే మిగతా 2లో..

మొదటి పేజీ తరువాయి

## హసీనాకు భారత్ రక్షణ..!! ప్రధాని మోడీ అత్యవసర భేటీ

ప్రస్తుతానికైతే స్పష్టత లేదు. షేక్ హసీనా భారత్‌కు రావడంతో విపక్ష నేత రాహుల్ గాంధీ విదేశాంగ మంత్రి జయశంకర్‌తో ఫోన్‌లో మాట్లాడారు. పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ప్రధాని మోదీ నివాసంలో షేక్ హసీనా భద్రతకు సంబంధించి కీలక సమావేశం జరిగింది. ఈ సమావేశంలో విదేశాంగ మంత్రి జయశంకర్, అజిత్ దోవల్, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రధానితో పాటు ఉన్నారు. బంగ్లాదేశ్ ప్రధాని షేక్ హసీనా రాజీనామా చేసి సోమవారమే ప్రత్యేక విమానంలో ఢిల్లీలోని హిండన్ ఎయిర్‌బేస్‌కు చేరుకున్నారు. ఈ క్రమంలో బంగ్లాదేశ్‌లోని ప్రస్తుత పరిస్థితిని కేంద్ర విదేశాంగ శాఖ మంత్రి జైశంకర్ ప్రధాని మోదీకి వివరించారు. బంగ్లాదేశ్‌లోని అశాంతి భారతదేశంలోని కొన్ని ప్రాంతాల్లో అస్థిరతకు దారి తీస్తుందని నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఆ దేశంలో అస్థిరత భారత్‌లోని పలు ప్రాంతాలపై ప్రభావం చూపుతుందని మాజీ విదేశాంగ కార్యదర్శి హర్ష్ వర్ధన్ ష్రింగ్లా హెచ్చరించారు. బంగ్లాదేశ్ ప్రయోజనాలను రక్షించడానికి అన్ని పార్టీలు సహకరించాలని ఆయన కోరారు.

## నిండుకుండలా నాగార్జు సాగర్

వరద పోటెత్తడంతో ఆలమట్టి నుంచి శ్రీశైలం వరకు కృష్ణా, దాని ఉపనదులపై ఉన్న ప్రాజెక్టుల గేట్లు ఎత్తివేశారు. దీంతో నల్లగొండ జిల్లాలోని నాగార్జున సాగర్ ప్రాజెక్టుకు పెద్దఎత్తున వచ్చిచేరుతున్నది. క్రమంగా ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టానికి చేరుకోవడంతో అధికారులు.. సాగర్ గేట్లు తెరిచారు. ఒక్కొక్కటిగా మొత్తం ఆరు గేట్లు ఎత్తి నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. ఉదయం 11 గంటలకు ఎస్‌ఈ నాగేశ్వరరావు, సీఈ అనిల్ కుమార్ కృష్ణమ్మకు జలహారతి ఇచ్చి నీటిని విడుదల చేశారు. తొలుత దిగు ప్రాంతాల ప్రజల అప్రమత్తత కోసం మూడుసార్లు సైరన్ మోగించారు. అనంతరం ఒక్కొక్కటిగా ఆరు గేట్లు ఎత్తారు. ప్రస్తుత సాగర్ క్రస్ట్ గేట్ల ద్వారా సుమారు 2 లక్షల క్యూసెక్కుల నీటిని దిగువకు వదులుతున్నట్లు అధికారులు తెలిపారు. నీటిని విడుదల చేయడంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. తమకు ఈ సంవత్సరం రెండు పంటలకు ఇకా ధోకా లేదని ధీమా వ్యక్తం చేస్తున్నారు. సోమవారం ఉదయం 8 గంటలకు సాగర్‌కు 4,41,183 క్యూసెక్కుల వరద వస్తుండగా, ఔట్‌ఎ÷–లో 40,516 క్యూసెక్కులుగా ఉంది. సాగర్ పూర్తిస్థాయి నీటి మట్టం 590 అడుగులుండగా, ప్రస్తుత నీటి మట్టం 580.40 అడుగులకు చేరుకుంది. డ్యామ్? నీటినిల్వ సామర్థ్యం 312.50 టీఎంసీలకు గానూ ప్రస్తుత నీటి నిల్వ 284.16 టీఎంసీలుగా ఉన్నది.

### కవిత రెగ్యులర్ బెయిల్ విచారణ

బెయిల్ పిటిషన్‌ను పలుమార్లు పక్కన పెట్టిన రౌస్ అవెన్యూ కోర్టు.. సోమవారం నాడు డీఫాల్ట్ బెయిల్ పిటిషన్ విచారణను వాయిదా వేసింది. ఆగస్టు–7 కు తదుపరి విచారణను వాయిదా వేస్తున్నట్లు జడ్జ్ కావేరి భవేజా స్పష్టం చేశారు. సీనియర్ అడ్వకేట్ అందుబాటులో లేకపోవడంతో కేసును మరో రోజుకు వాయిదా వేయాలని కోరిన కవిత తరపు లాయర్ కోర్టును కోరారు. ఈ క్రమంలో తదుపరి విచారణను జడ్జ్ కావేరి భవేజా వాయిదా వేశారు. అయితే రౌస్ అవెన్యూ కోర్టులో ఎల్లుండి ఏం జరుగుతుందో ఏమో అని బీఆర్ఎస్‌లో టెన్షన్ పెరిగిపోయింది. కాగా.. కవితను మార్చి– 15న తొలుత ఈడీ, ఆ తర్వాత ఏప్రిల్– 11న సీబీఐ అరెస్టు చేసిన విషయం తెలిసిందే. ఈడీ, సీబీఐ పెట్టిన రెండు కేసుల్లోనూ సాధారణ బెయిల్ ఇవ్వాలన్న పిటిషన్‌ను గతంలోనే ట్రయల్ కోర్టు కొట్టివేసింది. ఈ ఆదేశాలను ఢిల్లీ హైకోర్టులో సవాల్ చేయగా అక్కడా నిరాశే ఎదురైంది. ఈ నేపథ్యంలోనే ట్రయల్ కోర్టులోనే మళ్లీ బెయిల్ పిటిషన్ దాఖలు చేశారు. దీన్ని జూలై– 22న విచారించిన ట్రయల్ కోర్టు జడ్జి కావేరి బవేజా కేసును సోమవారానికి(ఆగస్టు–05) వాయిదా వేశారు. దీనిపై ఎలాంటి నిర్ణయం వెలువడుతుందనేది ఆసక్తికరంగా మారిన ఈ పరిస్థితుల్లో మరోసారి విచారణ వాయిదా పడింది. ఇదిలా ఉంటే.. తిహాడ్ జైలులో ఉన్న కవితను ఆమె సోదరుడు, మాజీ మంత్రులు కల్వకుంట్ల కేటీఆర్, తన్నీరు హరీశ్‌రావు ఇవాళ కలిసే అవకాశం ఉన్నట్లు బీఆర్ఎస్ వర్గాలు చెబుతున్నాయి.

### జమ్మూకాశ్మీర్‌లో ఎన్నికలు నిర్వహించండి
### కేంద్రానికి ఖర్గే డిమాండ్

ఆర్టికల్ 370 రద్దు చేసి, ఐదేళ్లు పూర్తయిన సందర్భంగా ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ఆర్టికల్ 370 రద్దుతో ఆ ప్రాంత ఆర్థికాభివృద్ధి మెరుగుపడుతుందని, తీవ్రవాదాన్ని అరికట్టే అవకాశం ఉంటుందని గతంలో మోదీ చెప్పారు. అయితే.. ప్రస్తుతం ఆయన మాటలకు భిన్నంగా జమ్మూలో ఉగ్రదాడులు రోజురోజుకూ పెరిగిపోతున్నాయి. 2019 నుంచి ఇప్పటి వరకు 683 ఉగ్రదాడులు చోటుచేసుకున్నాయి. 258 మంది జవాన్లు, 170 మంది పౌరులు ప్రాణాలు కోల్పోయారని ఖర్గే పేర్కొన్నారు. ఇటీవల ప్రధాని నరేంద్ర మోదీ మూడో సారి ప్రమాణ స్వీకారం చేసినప్పటి నుంచి జమ్మూలో 25 ఉగ్రదాడులు జరిగాయని.. 15 మంది సైనికులు ప్రాణాలు కోల్పోగా, 27 మంది గాయపడ్డారని తెలిపారు.

## డెత్ సెంటర్లుగా ఢిల్లీ కోచింగ్ సెంటర్లు

ఆగ్రహం వ్యక్తం చేసింది. ఇనిస్టిట్యూట్‌లో భద్రతా ప్రమాణాలు అందించే వరకూ ఆన్‌లైన్‌లో తరగతులు నిర్వహించు కోవచ్చని సూచించింది. కోచింగ్ సెంటర్లను ఎలాంటి నిబంధనల ప్రకారం నిర్వహిస్తున్నారో న్యాయస్థానానికి వివరించాలంటూ కేంద్రం, దిల్లీ ప్రభుత్వాలకు నోటీసులు జారీ చేసింది. కాగా.. సెంట్రల్ దిల్లీలోని ఓల్డ్ రాజేంద్రనగర్‌లోని ఐఏఎస్ స్టడీ సెంటర్‌లోకి వరదనీరు పోటెత్తి ముగ్గురు విద్యార్థులు మృతి చెందిన ఘటన దేశవ్యాప్తంగా సంచలనంగా మారిన సంగతి తెలిసిందే. దీనిపై విద్యార్థుల ఆందోళనలు కొనసాగుతూనే ఉన్నాయి. నగరంలో విద్యార్థులు నిత్యం ఎదుర్కొంటున్న సమస్యలు వెలుగులోకి వస్తున్నాయి. ఇటీవల అధికారుల తీరును దిల్లీ హైకోర్టు తీవ్రంగా తప్పుబట్టింది. ఉచితాలను ప్రోత్సహిస్తూ.. పన్నులు వసూలు చేయకుండా బహుళ అంతస్తుల నిర్మాణాలకు అనుమతించి డ్రైనేజీ వ్యవస్థను నిర్లక్ష్యం చేస్తే ఇలాంటి అనర్థాలకు దారితీస్తుందని పేర్కొంది. ఈ కేసును సీబీఐకి బదిలీ చేసింది. ఈ క్రమంలోనే ఈ వ్యవహారాన్ని సుప్రీంకోర్టు సుమోటోగా స్వీకరించింది.

### హైదరాబాద్‌లో కాగ్నిజెంట్ కొత్త సెంటర్

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఐటి శాఖ మంత్రి శ్రీధర్ బాబు, సిఎస్ శాంతికుమారి కాగ్నిజెంట్ సీఈవో రవికుమార్, కంపెనీ ప్రతినిధి బృందంతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా జరిగిన చర్చల సందర్భంగా ఈ ఒప్పందం జరిగింది. గత ఏడాది ముఖ్యమంత్రి బృందం దావోస్ పర్యటన సందర్భంగానే ఈ ఒప్పందానికి పునాదులు పడ్డాయి. సాంకేతికత, కొత్త ఆవిష్కరణలకు అభివృద్ధి కేంద్రంగా హైదరాబాద్ అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. అందుకే కాగ్నిజెంట్ కంపెనీ హైదరాబాద్ లో తమ కంపెనీ విస్తరణకు మొగ్గు చూపింది. టెక్నాలజీ, ఇన్నోవేషన్ హబ్‌గా సత్తా చాటుకుంటున్న హైదరాబాద్‌లో తమ కంపెనీవిస్తరించటం సంతోషంగా ఉందని కాగ్నిజెంట్ సీఈవో ఎస్.రవికుమార్ అన్నారు. హైదరాబాద్ లో నెలకొల్పే కొత్త సెంటర్ ప్రపంచవ్యాప్తంగా ఉన్న తమ క్లయింట్లకు మెరుగైన సేవలందించేందుకు ఉపయోగ పడుతుందని అన్నారు. ఐటీ సేవలతో పాటు కన్సల్టింగ్ లో అత్యాధునిక పరిష్కారాలను అందిస్తుందని చెప్పారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, మెషిన్ లెర్నింగ్, డిజిటల్ ఇంజనీరింగ్ ,క్లౌడ్ సొల్యూషన్స్‌తో సహా వివిధ అధునాతన సాంకేతికతలపై కొత్త కేంద్రం ప్రత్యేకంగా దృష్టి సారిస్తుంది. టి రంగానికి మరింత అనుకూలమైన వాతావరణం కల్పించేందుకు తమ ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉందని ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడారు. కాగ్నిజెంట్ కంపెనీ కొత్త సెంటర్ ఏర్పాటుతో ప్రపంచ టెక్నాలజీ కంపెనీలన్నీ హైదరాబాద్ ను తమ ప్రధాన గమ్యస్థానంగా ఎంచుకుంటాయని అభిప్రాయపడ్డారు. కాగ్నిజెంట్ కంపెనీకి తమ ప్రభుత్వం తగినంత మద్దతు ఇస్తుందని ప్రకటించారు. కొత్త సెంటర్ ఏర్పాటుతో వేలాది మంది యువతకు ఉద్యోగాలతో పాటు రాష్ట్ర ఆర్థిక వ్యవస్థపై సానుకూల ప్రభావం ఉంటుందని అన్నారు. ల్గ÷దరాబాద్ తో పాటు తెలంగాణలోని ఇతర టైర్–2 నగరాలలో కూడా ఐటీ సేవలను విస్తరించాలని ముఖ్యమంత్రి చేసిన సూచనకు కంపెనీ ప్రతినిధులు సానుకూలత వ్యక్తం చేశారు. ఇప్పటికే ప్రముఖ టెక్ కంపెనీలన్నీ హైదరాబాద్ వైపు చూస్తున్నాయని, ఇక్కడ కొత్త కేంద్రాన్నిస్థాపించాలనే కాగ్నిజెంట్ నిర్ణయం హైదరాబాద్ వృద్ధికి దోహదపడుతుందని ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు అభిప్రాయపడ్డారు.

## ఢిల్లీ మద్యం కేసులో కేజ్రీకి చుక్కెదురు

### సిబిఐ అరెస్ట్‌ను సమర్థించిన కోర్టు

కేసులో మనీలాండరింగ్ ఆరోపణలపై తొలుత కేజ్రీవాల్‌ను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ఈ ఏడాది మార్చి 21న అరెస్ట్ చేసింది. ఈ కేసులో ఊరట లభించినప్పటికీ.. మద్యం విధానంలో అక్రమాలపై కేసు నమోదు చేసిన సీబీఐ.. తిహాడ్ జైల్లో కేజ్రీవాల్‌ను సీబీఐ అరెస్ట్ చేసింది. మనీలాండరింగ్ కేసులో జులై 12న సుప్రీంకోర్టు మధ్యంతర బెయిల్ మంజూరైనప్పటికీ.. సీబీఐ కేసు కారణంగా ఆయన ప్రస్తుతం కేజ్రీవాల్ జైల్లో ఉన్నారు.



## బంగ్లా పరిణామాలతో భారత్ అప్రమత్తం

డివిజన్‌కు ప్రిన్సిపల్ స్టాఫ్ ఆఫీసర్‌గా కూడా ఉన్నారు. ప్రభుత్వ ఉద్యోగాల్లో రిజర్వేషన్ల అంశం బంగ్లాదేశ్ లో తీవ్ర అల్లర్లకు కారణమైంది. ఇప్పటికే ఆ దేశంలో వందల సంఖ్యలో నిరసనకారులు మృతి చెందారు. ఆదివారం ఒక్క రోజే పోలీసులు జరిపిన కాల్పుల్లో 100 మంది నిరసనకారులు చనిపోయారు. దీంతో ఆందోళనలు మరింత తీవ్రమయ్యాయి. షేక్ హసీనా రాజీనామా చేయాలని నిరసనకారులు పిలుపునిచ్చారు. దేశం అట్టుడుకుతున్న వేళ.. సోమవారం మధ్యాహ్నం ప్రధాని పదవికి షేక్ హసీనా రాజీనామా సమర్పించారు. అనంతరం రక్షణ నిమిత్తం ఆమె సీ–130 మిలటరీ విమానంలో భారత్‌కి పయనమయ్యారు. ఇకపోతే బంగ్లాదేశ్‌లో శాంతిభద్రతలు పూర్తిగా గాడితప్పాయి. ప్రధాన మంత్రి అధికారిక నివాసంలో భారీ దోపిడీ జరిగింది. గత నెల రోజులుగా దేశ వ్యాప్తంగా జరుగుతున్న అల్లర్ల వేళ ప్రధాని హసీనా రాజీనామా చేసి దేశం విడిచి భారత్‌కు పారిపోయిన సంగతి తెలిసిందే. దీంతో వేలాది మంది నిరసనకారులు ప్రధాని ఇంటిని ముట్టడించారు. ప్రధాన ద్వారం గేట్లు దూకి వందల మంది ప్రధాని నివాసపు కాంపౌండ్ లోకి ప్రవేశించారు. పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ.. ఇంట్లోకి చొరబడి లోపల మొత్తం లూటీ చేశారు. ఎన్నో రకాల వస్తువులను ఎత్తుకెళ్లారు. విలువైన ఫర్నీచర్‌ను ధ్వంసం చేశారు. ప్రధాని నివాసంలో ఉన్న చికెన్, చేపలు, కూరగాయలను కూడా వదలకుండా మొత్తం ఎత్తుకుపోయారు. చాలా మంది విలువైన వస్తువులు తీసుకెళ్తున్నట్లుగా వీడియోలు వైరల్ అయ్యాయి. కాగా పొరుగుదేశంలో ఉద్రికత్తల నడుమ భారత్ కూడా అప్రమత్తం అయింది. షేక్ హసీనా భారత్‌కి వస్తున్నారని తెలుసుకున్న నిరసనకారులు మన దేశంలోకి ప్రవేశించే ప్రమాదం ఉండటంతో భారత్– బంగ్లా సరిహద్దులో బార్డర్ సెక్యూరిటీ ఫోర్స్ హైఅలర్ట్ ప్రకటించింది. దాదాపు 4,096 కిలోమీటర్ల మేర ఉన్న భారత్– బంగ్లా సరిహద్దులో అదనపు బలగాలను వెంటనే మోహరించాలని బీఎస్ఎఫ్ అధికారులను ఆదేశించింది. అందరూ కమాండర్లు బార్డర్లోనే ఉండాలని సూచించింది. బంగ్లాదేశ్‌లో హింస పెచ్చుమీరుతున్న వేళ, సైన్యం ప్రభుత్వ బాధ్యతలు చేపట్టడంతో నిరసనకారులు భారత్‌లోకి వచ్చే అవకాశం ఉందని అందుకే ఈ చర్యలు చేపట్టినట్లు బీఎస్ఎఫ్ తెలిపింది. ఎలాంటి పరిస్థితులైనా తట్టుకునేందుకు సైన్యం సిద్ధంగా ఉందని బీఎస్ఎఫ్ స్పష్టం చేసింది. ఈ క్రమంలో కూచ్‌బెహార్, పెట్రాపోల్ సరిహద్దుల్లో భద్రత భారీగా పెంచారు. పరిస్థితులను సమీక్షించేందుకు బీఎస్ఎఫ్ డైరెక్టర్ జనరల్ దల్జీత్ సింగ్ ఛౌదరి పశ్చిమ బెంగాల్ రాజధాని కోల్‌కతాకు చేరుకున్నారు. ఓ వైపు బంగ్లాదేశ్‌లో నిరసనలు జరుగుతుండగా.. ఢిల్లీలోని బంగ్లాదేశ్ హైకమిషన్‌లో పనిచేస్తున్న ఉద్యోగుల వ్యవహారం చర్చనీయాంశం అయింది. ఉద్యోగులంతా తమ జేబులకు నల్లటి వస్త్రాలను చుట్టుకుని ఆఫీసులకు వచ్చారు. అయితే ఇది బంగ్లాదేశ్‌లో జరిగిన హింసాకాండకు వ్యతిరేకంగా నిరసన తెలపడానికా లేదా నిరసనలకు మద్దతు తెలపడానికా అనేది స్పష్టంగా తెలియరాలేదు. బంగ్లాదేశ్ పరిణామాల నేపథ్యంలో భారత్ నుంచి బంగ్లాదేశ్ వెళ్ళే ఎయిర్ ఇండియా విమాన సర్వీసులను రద్దు చేస్తున్నట్లుఎయిర్ ఇండియా ప్రకటించింది. ప్రయాణికులు సహకరించాలని కోరింది.




### స్వచ్ఛదనం -పచ్చదనం కార్యక్రమం

## విజయవంతం చేయాలి

### ఎమ్మార్వో ప్రసాద్

ఇబ్రహీంపట్నం ఆగస్ట్ 05 (ప్రజామంటలు):

ఇబ్రహీంపట్నం మండలంలోని వర్ష కొండ గ్రామంలో స్వచ్ఛదనం – పచ్చదనం కార్యక్రమాన్ని నిర్వహించారు గ్రామపంచాయతీ ఇంచార్జి ఆఫీసర్ ఎమ్మార్వో ప్రసాద్ ప్రారంభించారు. అనంతరం గ్రామపంచాయతీ నుండి బస్టాండ్ వరకు అవగాహన ర్యాలీ నిర్వహించారు, ప్రభుత్వం ఆగస్టు 5 నుంచి 9 వరకు స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమాన్ని అమలు చేస్తుందని అన్నారు. అందరు కలిసి భాగస్వామ్యం చేయాలనే లక్ష్యంతో ముందస్తుగా ర్యాలీ చేపట్టామని తెలిపారు, ఇంటింటికి వెళ్లిన తరువాత ఆ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, నీరు నిల్వ ఉండకుండా చూడాలని, గ్రీనరీ పెంచే దిశగా మొక్కలు నాటి వాటిని పూర్తి స్థాయిలో సంరక్షించాలన్నారు. మరుగు దొడ్లు లేని వారికి మరుగుదొడ్లు నిర్మాణం చేసుకోమని తెలిపారు.నిర్దేశిత షెడ్యూల్ ప్రకారం స్వచ్ఛదనం – పచ్చదనం కార్యక్రమాలను ప్రతి రోజు ఉదయాన్నే పక్కాగా కార్యక్రమం నిర్వహించి గ్రామాల్లో ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిస్థాయిలో నిషేధించాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు కార్యదర్శి, కారోబార్, అంగన్వాడీలు టీచర్లు ఏఎన్ఎంలు ఆశలు మహిళ సంఘ సభ్యులు గ్రామ పంచాయితీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## జీవిత, ఆరోగ్య బీమా ప్రీమియంలపై జిఎస్‌టి

### గతేడాది ఆరోగ్య బీమాపై రూ.8,263 కోట్ల వసూళ్లు

### లోక్‌సభకు వెల్లడించిన కేంద్ర ప్రభుత్వం

న్యూఢిల్లీ,(ప్రజా మంటలు):

జీవిత, ఆరోగ్య బీమా ప్రీమియంలపై వస్తు, సేవల పన్ను జీఎస్‌టి తొలగించాలన్న డిమాండ్ల వేళ ఆసక్తికర గణాంకాలను కేంద్రం పార్లమెంట్ ముందుంచింది. 2023-24 ఆర్థిక సంవత్సరంలో ఒక్క ఆరోగ్య బీమా ప్రీమియంలపైనే రూ.8,263 కోట్ల జీఎస్టీ రూపంలో వసూలైనట్లు కేంద్రం పార్లమెంట్‌కు తెలిపింది. ఈ మేరకు లోక్‌సభ సభ్యుడు అడిగిన ప్రశ్నకు కేంద్ర ఆర్థికశాఖ సహాయ మంత్రి పంకజ్ చౌధరి సోమవారం లిఖిత పూర్వక సమాధానం ఇచ్చారు. ఆరోగ్య బీమా, జీవిత బీమా పాలసీలపై జీఎస్టీని తొలగించాలని ఇటీవల కేంద్రమంత్రి గడ్కరీ.. ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌కు లేఖ రాశారు. తృణమూల్ అధినేత్రి మమతా బెనర్జీ సైతం ఇదే తరహా విజ్ఞప్తి చేశారు. ఈ నేపథ్యంలో వీటిని తొలగించా లంటూ పలు విజ్ఞప్తులు వచ్చినట్లు పంకజ్ చౌధరి వెల్లడించారు. ఈ రెండు రకాల బీమా ప్రీమియంలపై ప్రస్తుతం 18 శాతం చొప్పున జీఎస్టీ వసూలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. అయితే, పేదలు, దివ్యాంగుల కోసం ఉద్దేశించిన రాష్ట్రీయ స్వాస్థ్య బీమా యోజన, యూనివర్సల్ హెల్త్ ఇన్సూరెన్స్ స్కీమ్, జన ఆరోగ్య బీమా పాలసీ, నిర్మయ హెల్త్ ఇన్సూరెన్స్ స్కీమ్ వంటి కొన్ని రకాల బీమా పాలసీ ప్రీమియంలను జీఎస్టీ నుంచి మినహాయించినట్లు చౌధరి చెప్పారు. 2023-24 ఆర్థిక సంవత్సరంలో ?8,262.94 కోట్లు, 2022-23 ఆర్థిక సంవత్సరంలో 7,638 కోట్లు, 2021-22 ఆర్థిక సంవత్సరంలో 5,354 కోట్లు ఆరోగ్య బీమాపై జీఎస్టీ రూపంలో వచ్చినట్లు మంత్రి చెప్పారు. జీఎస్టీ తొలగింపుపై కేంద్రం, రాష్ట్రాలతో కూడిన జీఎస్టీ కౌన్సిల్ నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుందని పేర్కొన్నారు.

## జర్నలిస్ట్ ల దీక్షకు సంఘీభావం తెలిపిన కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి

### మున్సిపల్ చైర్ పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్

జగిత్యాల ఆగస్ట్ 05 (ప్రజామంటలు):

సమాజంలో జర్నలిస్ట్ ల పాత్ర కీలకం అని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి అన్నారు. ప్రభుత్వం పారదర్శకత విధానంతో ముందుకు సాగేందుకు తోడ్పాటును అందించేది జర్నలిజం వ్యవస్థ. గతంలో ప్రింట్ మీడియకే పరిమితం అయిన సమాచార వ్యవస్థ ఎలక్ట్రానిక్ మీడియా రాకతో క్షణంలో వార్తలు ప్రజల ముంగిట ఉండే పరిస్థితి వచ్చిందని జగిత్యాల పాత్రికేయ సోదరుల ఇండ్ల స్థలాల కల్పన ప్రక్రియ నాన్చుడం జరుగుతుందని అన్నారు. ఇందులో నా బాధ్యత ఎంత ఉందో, మీ బాధ్యత అంతే ఉందన్నారు. నలభై ఏళ్లలో నాలుగు పార్టీలకు చెందిన ప్రభుత్వాలు అధికారంలోకి వచ్చాయి. అప్పటి నుండి ఇప్పటివరకు ఉన్న నాయకత్వం మన ముందరే ఉన్నారు. నాకు ఇళ్ల స్థలాల కల్పన పై ఒక అభిప్రాయం ఉందని పేర్కొన్నారు. ధరూర్ క్యాంప్ లో స్థలాల కేటాయింపునకు కొంత వెనక్కి వచ్చిన మాట వాస్తవమే అన్నారు.భవిష్యత్ కు ఏకైక ఆధారం ధరూర్ క్యాంప్. దాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మన అందరి పై ఉందన్నారు. కొన్ని సమయాల్లో ప్రత్యామ్నాయంగా కొన్ని స్థలాలు సూచించిన. కొంత భేదాభిప్రాయం ఉండడం వల్ల సమస్య మొదలైందన్నారు. జర్నలిస్ట్ లకు ఇళ్ల స్థలాలు కల్పించడం ప్రభుత్వం భాద్యత అన్నారు. ఈ విషయాన్నీ సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి నివేదిస్తానని తెలిపారు. నన్ను మీరు అన్యధా భావించవద్దు. నా అభిప్రాయం నేను కలిగి ఉన్న అన్నారు. గత పదేళ్లలో బీఆరెస్ ప్రభుత్వం పాలన చేసింది. అప్పుడే స్థలాలు కేటాయిస్తే ఈ పరిస్థితి వచ్చేది కాదన్నారు. తెలంగాణ ఉద్యమ సాధనలో జర్నలిస్ట్ ల పాత్ర కీలకమన్నారు. ఇండ్ల స్థలాల ఆశలు ఫలప్రదం అయ్యే విధంగా ప్రభుత్వం పని చేస్తుందని భావిస్తున్నాను అన్నారు. అందరి పరిస్థితి భిన్నం – నా పరిస్థితి విభిన్నం. నేను కొంత ఆశించిన మేరకు స్పందించకున్న ఏనాడూ విభేదించలేదన్నారు. ఏది ఏమైనా సాధ్యం అయినంత మేరకు ఇళ్ల స్థలాల కల్పనాకు నా వంతు తోడ్పాటు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి కార్యదర్శి బండ శంకర్ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ దుర్గయ్య కాంగ్రెస్ నాయకులు గాజుల రాజేందర్ పాల్గొన్నారు.










## ఎమ్మెల్యే డా. పల్లా రాజేశ్వర్ రెడ్డి పరామర్శలు

జనగామ ఆగస్ట్ 05 (ప్రజామంటలు):
జనగామ పట్టణంలో ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి సోమవారం పలువురు కుటుంబాలను పరామర్శించారు. జిల్లా కేంద్రంలోని ఓం సాయి గార్డెన్ ఓనర్ తాళ్లపల్లి నాగరాజు కుమార్తె గత వారం రోజులు క్రితం ఉత్తరప్రదేశ్ లోని అయోధ్య దర్శనానికి వెళ్లి సరయు నదిలో స్నానాలు చేస్తుండగా వరద ఉధృతిగా రావడంతో కొట్టుకపోయి ఇంతవరకు అచూకి తెలియకపోవడంతో దుఃఖంలో ఉన్న ఇంటికి వెళ్లి పరామర్శించారు. అలాగే బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు రావెల రవి తల్లి రావేల పద్మ చనిపోగా పరామర్శించారు. మహిళా ఎమ్మెల్యేలని కించపరిచి మాట్లాడిన సిఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం కార్యక్రమంలో పెనుగులాటలో గాయపడిన గంగభవానిని పరామర్శించి ఆరోగ్య పరిస్థితులు తెలుసుకున్నారు. ఎమ్మెల్యేతో పాటు మున్సిపల్ చైర్మన్ శ్రీమతి పోకల జమున, పట్టణ అధ్యక్షుడు టి.సురేష్ రెడ్డి, 29వ వార్డు కౌన్సిలర్ ఎం.దయాకర్, 22వ వార్డు కౌన్సిలర్ బాల్దె కమలమ్మతో పాటు సోషల్ మీడియా ఇంచార్జి రాజ్‌కుమార్ ఆర్ పాల్గొన్నారు.

## అక్రమ చిట్టీలలో డబ్బులు కట్టి మోసపోకూడదు

మల్లాపూర్ ఆగస్ట్ 05 (ప్రజామంటలు):
మల్లాపూర్ మండల్ మొగిలిపేట గ్రామంలో అక్రమంగా చిట్టీలు నడిపిస్తు తిరిగి చిట్టి డబ్బులు చెల్లించడం లేదని పోలీస్ స్టేషన్ కు మొగిలిపేట వాసి సంఘం పెద్ద గంగారం ఫిర్యాదు చేయగా సదరు వ్యక్తి ఆకుల గంగాధర్ పై చీటింగ్ కేసు నమోదు చేయనైనది. ఇందుమూలంగా అక్రమ చిట్టీలలో ప్రజలు డబ్బులు పెట్టుబడి పెట్టి మోసపోకూడదని ఎస్ఐ కిరణ్ కుమార్ తెలిపారు

## తెలుగు విశ్వవిద్యాలయంకు పాల్కురికి సోమనాథుని పేరు సోమనాథ కళా పీఠం విజ్ఞప్తి

జనగామ ఆగస్ట్ 05 (ప్రజామంటలు):
తెలుగు విశ్వవిద్యాలయంకు తెలంగాణ ఆదికవి పాల్కురికి సోమనాథుని పేరు పెట్టాలని సోమనాథ కళా పీఠం సాహిత్య సాంస్కృతిక వేదిక సోమవారం పాలకుర్తి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలుగు విశ్వవిద్యాలయం పేరు మార్పు అంశాన్ని ఇటీవల శాసనసభలో ప్రస్తావించిండ్రు. తెలంగాణ మలిదశ ఉద్యమం నాటి నుంచీ తెలంగాణ వాదులు ఈ విశ్వవిద్యాలయానికి పాల్కురికి సోమనాథుని పేరు పెట్టాలని బలంగా కోరుతున్నరు. తెలంగాణ ఉద్యమ ఆకాంక్షలను నెరవేర్చటానికి కట్టుబడి ఉన్న ముఖ్యమంత్రి సానుకూల నిర్ణయం తీసుకోగలరని పీఠం విశ్వాసం వ్యక్తం చేసింది. సురవరం ప్రతాపరెడ్డి పేరును పాలమూరు విశ్వవిద్యాలయానికి పెట్టవచ్చునని సూచించింది. సాహిత్యాభిమానులు, సబ్బండ వర్గాలు, సమస్త రాజకీయ పక్షాలు ప్రభుత్వానికి తెలియ చెప్పి తెలుగు విశ్వవిద్యాలయానికి పాల్కురికి సోమనాథుని పేరు పెట్టించాలని పీఠం పిలుపు నిచ్చింది. సమావేశంలో గౌరవ సలహాదారు వీరమనేని వెంకటేశ్వర్ రావు, అధ్యక్షుడు డాక్టర్ రాపోలు సత్యనారాయణ, ఉపాధ్యక్షుడు మార్గం లక్ష్మినారాయణ, కార్యదర్శి ఇమ్మడి దామోదర్, సహాయ కార్యదర్శులు జక్కుల రవీందర్, మామిండ్ల రమేశ్ రాజా, కోశాధికారి రాపాక విజయ్, కార్యవర్గ సభ్యులు గుమ్మడిరాజుల సాంబయ్య, గూడూరు లెనిన్, డాక్టర్ రాపోలు వెంకటేశ్వర్లు, రాపాక రమేశ్, బజ్జూరి వేణుగోపాల్, మేరుగు మధుసూదన్ పాల్గొన్నారు.

# జగిత్యాలలో నేటి ప్రజాదర్బార్ రద్దు

## వచ్చే మంగళవారం యథావిధిగా ప్రజా దర్బార్ ఉంటుంది

జగిత్యాల ఆగస్ట్ 05 (ప్రజామంటలు):
జగిత్యాల మున్సిపల్ కార్యాలయంలో మంగళవారం (ఆగస్టు 6 వ తేదీన ) జరగాల్సిన ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని రద్దు చేసి నట్లు జగిత్యాల మున్సిపల్ చైర్పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. స్వచ్ఛదనం – పచ్చదనం కార్యక్రమం నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం మంగళవారం మున్సిపల్ అధికారులు ఈ కార్యక్రమంలో నిమగ్నమై ఉన్నందున ఈ మేరకు నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ప్రజలు గమనించాలని కోరారు. తిరిగి వచ్చే మంగళవారం యథావిధిగా ప్రజా దర్బార్ ఉంటుందని మున్సిపల్ చైర్ పర్సన్ ఒక ప్రకటనలో వెల్లడించారు.

## ఏటీసీ కళాశాలకు స్థల పరిశీలనకై వెళ్లిన అధికారులను అడ్డుకున్న స్థానికులు




జగిత్యాల ఆగస్ట్ 05 (ప్రజామంటలు):
జగిత్యాల ధరూర్ క్యాంప్ లోని సీ టైపులో ఏటిసి కళాశాల ఏర్పాటుకై ఆర్డిఓ పులి మధుసూదన్ గౌడ్ తాహసిల్దారు పలువురు రెవెన్యూ అధికారులు స్థల పరిశీలనకు సోమవారం సాయంత్రం నాలుగు గంటలకు వెళ్ళగా స్థానికంగా నివాసం ఉంటున్న వారు అధికారులను అడ్డుకొని తాము గత కొన్ని సంవత్సరాలుగా ఈ ప్రాంతంలోనే ఉంటున్నామని కావున తాము ఈ స్థలాన్ని ఖాళీ చేయమని భీష్మించుకు కూర్చున్నారు. అధికారుల పరిశీలనను అడ్డుకున్నారు. తమకు డబల్ బెడ్ రూమ్ ఇళ్ళు గతంలో ఇప్పిస్తామని ప్రజా ప్రతినిధులు హామీ ఇచ్చినప్పటికీ ఇప్పటివరకు దాని ఊసు లేదని ఇప్పటికిప్పుడు తమను ఖాళీ చేయమంటే తాము ఎటు వెళ్తామని కావున మాకు డబల్ బెడ్ రూమ్ లకు స్థలాలు కేటాయించాలని వారు డిమాండ్ చేశారు.

# పర్యావరణ పరిరక్షణ సామాజిక బాధ్యత

## ప్రభుత్వ విప్ లక్ష్మణ్ కుమార్

రామ కిష్టయ్య సంగన భట్ల
ధర్మపురి ఆగస్ట్ 05 (ప్రజామంటలు):







పర్యావరణ పరిరక్షణ సామాజిక బాధ్యత అని, పర్యావరణ పరిరక్షణకు అందరూ కృషి చేసి, ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని, నాటిన ప్రతి మొక్కను అధికారులు పర్యేక్షించాలని ప్రభుత్వ విప్ లక్ష్మణ్ కుమార్ సూచించారు. ధర్మపురి మున్సిపాలిటీలో పురపాలక సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 5 వ తేదీ నుండి 9 వ తేదీ వరకు నిర్వహిస్తున్న స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో సోమవారం ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పాల్గొన్నారు. చింతామణి చెరువు కట్టపైన నిర్వహించిన వన మహోత్సవంలో పాల్గొని మొక్కలు నాటారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ....వర్షకాల సీజనల్ లో వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని, ప్రతి ఒక్కరూ తమ తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ఆరోగ్య పరంగా ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు తీసుకోవాలని, ఎక్కడైనా వైద్య పరమైన సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. ముందుగా స్థానిక జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల నుండి విద్యార్థులతో గాంధీ చౌరస్తా నుండి హనుమాన్ విగ్రహం, నంది చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో శాసన సభ్యులు, ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తో పాటు జిల్లా అదనపు కలెక్టర్ గౌతం రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ సంగి సత్తమ్మ, వైస్ చైర్మన్ ఇందారపు రామన్న, మున్సిపల్ కమిషనర్ ఎం. శ్రీనివాస్ రెడ్డి కౌన్సిలర్స్, మేనేజర్ గంగాధర్, సానిటరీ ఇన్స్పెక్టర్ గంగాధర్, కోఆప్షన్ మెంబర్స్ ప్రజాప్రతినిధులు, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్, మెక్మా టిఎంసి, అంగన్వాడీ టీచర్స్, మెప్మా ఆర్పీలు, ఆఫీస్ సిబ్బంది, పాల్గొన్నారు.



## ప్రకాశం చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ప్రభుత్వ విప్ లక్ష్మణ్ కుమార్ బాధిత కుటుంబ సభ్యులకు పరామర్శ

గొల్లపల్లి ఆగస్ట్ 05 (ప్రజామంటలు):
మండలంలోని వివిధ గ్రామాల్లో ఇటీవల అనారోగ్యాలతో మృతి చెందిన పలు బాధిత కుటుంబ సభ్యులను ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డితో కలిసి సోమవారం పరామర్శించారు. మండలంలోని ఇస్రాజ్ పల్లె, బొంకూరు, దమ్మన్నపేట, రాఘవపట్నం గ్రామాల్లోని పలువురు కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఇటీవల అనారోగ్యాలతో మృతి చెందారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే లక్ష్మణ్ కుమార్ వారి చిత్రపటాలకు నివాళు లర్పించి బాధిత కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు విశాంత్ రెడ్డి నిశాంత్ రెడ్డి, తాజా మాజీ ప్రజా ప్రతినిధులు గంగాధర్ సత్యనారాయణ గౌడ్ పద్మ వెంకటేశం రాజ్యలక్ష్మి తిరుపతిరెడ్డి దానవ్వ లక్ష్మణ్ మాజీ పార్టీ మండల శాఖ అధ్యక్షులు తాండ్ర సురేందర్ సీనియర్ నాయకులు సంతోష్, శ్రీనివాస్, వెంకటేష్ గౌడ్, తిరుపతి, రవీందర్, మల్లేశం, అరవింద్ గౌడ్, రమేష్ రెడ్డి, మహేష్, రాజిరెడ్డి, సాగర్ తదితరులు పాల్గొన్నారు.



## అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

జనగామ అగస్టు 5 (ప్రజామంటలు):
జనగామ పట్టణంలోని బతుకమ్మ కుంటలో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని జనగామ పట్టణ సీఐ రఘుపతి రెడ్డి వినతి పత్రం అందజేశారు. వాకర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ బైరు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ నిత్యం వాకింగ్ చేసుకోవడానికి సౌలభ్యంగా ఉన్న బతుకమ్మ కుంటలో జనగామ, చుట్టుపక్క ప్రాంతాల వారు ఆరోగ్య సమస్యల దృష్ట్యా వాకింగ్ యోగా ఇతర వ్యాయామాలు చేసుకోవడానికి వస్తున్న గ్రౌండ్ లో కొంతమంది ఆకతాయిలు మద్యం సేవించడం, సిగరెట్లుతో పాటుగా ఇతర మాదకద్రవ్యాల సేవిస్తూ వాకింగ్ వచ్చేవారికి ఇబ్బందులను కలిగే చేస్తున్నారన్నారు. వాకింగ్, యోగ, అదేవిధంగా పక్కనే ఉన్న శ్రీ దుర్గమ్మ గుడికి వచ్చే భక్తులకి ఇబ్బందులకు పడుతున్నారన్నారు. జనగామ సిఐ రఘుపతి రెడ్డి వెంటనే దుర్గమ్మ గుడి గ్రౌండ్ చుట్టూ పెట్రోలి%శీ%గ్ నిర్వహిస్తామని ఎలాంటి అసంఘిక కార్యక్రమాలు నిర్వహించకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వాకర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ బైరు వెంకటేశ్వర్లు, మేడ శ్రీనివాస్, సిద్ధం శివ, పిట్టల సురేష్, దుర్గేష్, వెంపటి అజయ్ తదితరులు పాల్గొన్నారు.

## వివాహాది శుభకార్యములకు అద్దెకు ఆర్టీసీ బస్సులు




హనుమకొండ ఆగస్ట్ 05 (ప్రజామంటలు):
వరంగల్–1 డిపో పరిధిలోనున్న ఆర్టీసీ బస్సులను వివాహాది శుభకార్యములకు మరియు విహారయాత్రలకు అద్దె ప్రతిపాదికన పల్లె వెలుగు, ఎక్స్ప్రెస్, డీలక, సూపర్ లగ్జరీ, రాజధాని ఏసి మరియు గరుడ ప్లస్ బస్సులు అద్దెకు ఇవ్వబడునని వరంగల్–1 డిపో మేనేజర్ వంగల మోహన్ రావు తెలిపారు. ఇట్టి అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకొని సురక్షిత ప్రయాణం చేయాలని వారు కోరారు వివాహాది శుభకార్యాలకు బస్సులు కావాలనుకునేవారు 7382855793 ఫోన్ నెంబర్ లో సంప్రదించ వలసిందిగా డిపో మేనేజర్ కోరారు.

## అంగరంగ వైభవంగా ప్రారంభమైన శ్రావణ మాస అభిషేకములు



జగిత్యాల ఆగస్ట్ 05 (ప్రజామంటలు):
జిల్లా కేంద్రంలోని బ్రాహ్మణ వీధి హరిహరాలయంలో ప్రతి ఏటా నిర్వహించ బడుచున్నట్లే సోమవారం నుండి శ్రావణమాస అభిషేకములు ఉదయాత్ పూర్వమే ప్రారంభమైనాయి. ఈ సందర్భంగా తొలుత విగ్నేశ్వరుని పూజ, నారాయణ ఉపనిషత్తు, మన్యూ సూక్తం, రుద్ర నమక చమకము పురుష, శ్రీ సూక్తములతో అభిషేకములు నిర్వహించినారు. భక్తులు విశేష సంఖ్యలో పాల్గొన్నారు .విచ్చేసిన భక్తులకు తీర్థ ప్రసాద వితరణ ఆశీర్వచనము చేశారు .మంగళహారతి మంత్రపుష్పం, భజనలతో కార్యక్రమాన్ని కొనసాగించారు. స్వామి వారి నామస్మరణతో ఆలయమంతా మారుమోగింది. వైదిక క్రతువును అన్యారంభట్ల మృత్యుంజయం శర్మ, శ్రీధర గణపతి శర్మ, రావుల రాజేశ్వర్ శర్మ లు నిర్వహించారు.





## వ్యాసకర్తలకు వినతి

రాజకీయ, ఆర్థిక, సామాజిక అంశాలపై వ్యాసాలు పంపేవారు మీ వ్యాసాలను వీలైనత క్లుప్తంగా, వివరణాత్మకంగా, 350-400 ల పదాలకు పరిమితం అయి ఉండేలా చూడండి. పెద్ద వ్యాసాలను పరిశీలించనడం సాధ్యం కాకపోవచ్చని గ్రహించగలరు. వర్డ్ డాక్యుమెంట్, లేదా ఓపెన్ ఫైల్ లో, ఈ మెయిల్ కు మాత్రమే పంపగలరు.

mantalukathalu@gmail.com

-ఎడిటర్

# "యాచక దశ నుండి తెలంగాణ శాసక దశకు రావాలి"

### "కొత్తపల్లి జయశంకర్ యాదిలో జీవిత విశేషాలు"

**ఆగష్టు 6... ప్రొఫెసర్ జయశంకర్ జయంతి**



రామ కిష్టయ్య సంగన భట్ల
9440595494

తెలంగాణ సిద్ధాంతకర్తగా పేరుపొందిన ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ (ఆగష్టు 6, 1934- జూన్ 21, 2011) వరంగల్ జిల్లా ఆత్మకూరు మండలం పెద్దాపూర్ గ్రామ శివారు అక్కంపేటలో జన్మించారు. తెలుగు, ఉర్దూ, హిందీ, ఇంగ్లీషు భాషల్లో మంచి ప్రావీణ్యం ఉన్న జయశంకర్ తెలంగాణ ఉద్యమానికే తన జీవితాన్ని అంకితం చేసి ఆజన్మ బ్రహ్మచారిగా జీవించారు. ఆర్థికశాస్త్రంలో పీహెచ్ డీ పట్టా పొంది, ప్రిన్సిపాల్ గా పనిచేసి కాకతీయ విశ్వవిద్యాలయం వైస్-ఛాన్సలర్ వరకు ఉన్నత పదవులు పొందారు. 1969 తెలంగాణ ఉద్యమంలోనూ, అంతకు ముందు నాన్ ముల్కీ ఉద్యమంలో, సాంబార్- ఇడ్లీ గోబ్యాక్ ఉద్యమంలో పాల్గొన్నారు. తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీ ఏర్పాటులో కె.చంద్రశేఖరరావుకు సలహాదారుగా, మార్గదర్శిగా వెన్నంటి నిలిచారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఆవశ్యకతపై పలు పుస్తకాలు రచించారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కళ్ళారా చూడాలని తరుచుగా చెప్పేవారు. జయశంకర్ 2011, జూన్ 21న ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటుకు ముందే మరణించారు.

1934, ఆగస్టు 6న వరంగల్ జిల్లా ఆత్మకూరు మండలం అక్కంపేట లో జయశంకర్ జన్మించారు. తల్లి మహాలక్ష్మి, తండ్రి లక్ష్మీకాంత రావు. ఆయనకు ముగ్గురు అన్న దమ్ములు, ముగ్గురు అక్క చెల్లెళ్లు. జయశంకర్ తల్లిదండ్రులకు రెండో సంతానం. సొంత కుటుంబాన్ని నిర్మించుకోకుండా, తెలంగాణ ఉద్యమానికే తన జీవితాన్ని అంకితం చేసి, ఆజన్మ బ్రహ్మచారిగా మిగిలి పోయారు.

బెనారస్, అలీగఢ్ విశ్వ విద్యాలయాల నుంచి ఆర్థిక శాస్త్రంలో పట్టా అందుకున్న జయశంకర్ ఉస్మానియా విశ్వ విద్యాలయంలో పీహెచ్ డీ చేశారు. 1975 నుంచి 1979 వరకు వరంగల్ లోని సీకేఎం కళాశాల ప్రిన్సిపాల్ గా పనిచేశారు. 1979 నుంచి 1981 వరకు కాకతీయ విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ గా, 1982 నుంచి 1991 వరకు సీఫెల్ రిజిస్ట్రార్ 1991 నుంచి 1994 వరకు ఆదే యూనివర్శిటీకి ఉప కులపతిగా పని చేశారు. 1969 తెలంగాణ ఉద్యమంలో చురుగ్గా పాల్గొన్నారు. 1952 లో జయశంకర్ నాన్ ముల్కీ ఉద్యమంలో, సాంబార్, ఇడ్లీ గోబ్యాక్ ఉద్యమంలో పాల్గొన్నారు. తెలంగాణ, ఆంధ్ర రాష్ట్రాల విలీనాన్ని వ్యతిరేకిస్తూ విద్యార్థి నాయకునిగా 1954 లో ఫజల్ అలీ కమిషన్ కు నివేదిక ఇచ్చారు. కె.సి.ఆర్ కు సలహాదారుగా, మార్గదర్శిగా తోడ్పాటు అందించారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఆవశ్యకతపై ఆయన పుస్తకాలు రాశారు. తెలంగాణ లోనే కాకుండా, దేశంలోని ఇతర ప్రాంతాల్లో, విదేశాల్లో తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఆవశ్యకత గురించి ప్రసంగాలు చేశారు. జయశంకర్ తన ఆ ఆస్తిని, జీవితాన్ని తెలంగాణ కోసం అంకితం చేశారు. "అబ్ తొ ఏక్ హీ ఖ్వాయిష్ హై, వో తెలంగాణ దేఖ్నా బెర్ మర్ధనా" (ఇప్పుడైతే నాకు ఒకే కోరిక మిగిలింది. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కళ్ళారా చూడాలి. తర్వాత మరణించాలి అని అనేవారు. తెలంగాణ ఉద్యమాన్ని గల్లీ నుంచి ఢిల్లీదాకా, ఢిల్లీ నుంచి అమెరికా దాకా విదేశాల్లో సైతం వ్యాప్తి చేయడంలో ఆయన పాత్ర మరవ లేనిది. ఆచార్య జయశంకర్ విద్యార్థి దశ నుంచే తెలంగాణకు జరుగుతోన్న అన్యాయాల పట్ల, అసమానతల పట్ల తీవ్రంగా పోరాటం చేశారు. 1952 నాన్ ముల్కీ, ఉద్యమం లోకి ఉరికి ఆనాటి నుంచి సమరశీల పాత్రను పోషించాడు. ఎవరూ మాట్లాడటానికి సాహసించని కాలంలోనే 1954 విశాలాంధ్ర ప్రతిపాదనను ఎండగట్టిన ధీశాలి జయశంకర్. విశాలాంధ్ర ప్రతిపాదనను వ్యతిరేకిస్తూ మొదటి ఎస్సార్సీ కమిషన్ ముందు హాజరై తెలంగాణ వాణిని బలంగా వినిపించిన అపర మేధావి కొత్తపల్లి జయశంకర్. అధ్యాపకునిగా, పరిశోధకుడిగా ఆయన ఏం చేసినా తెలంగాణ కోణంలోనే నిత్యం ఆలోచించి, ఆచరించిన మహనీయులు. తెలంగాణ డిమాండ్ ను 1969 నుంచి నిశితంగా అధ్యయనం చేస్తూ, విశ్లేషిస్తూ ప్రతీరోజూ రచనలు చేసిన మేధావి ఆయన. తెలంగాణ లోని ప్రతీపల్లె ఆయన మాటతో పోరాట గళాన్ని అందుకున్నది. ఆయన తిరగని ప్రాంతం లేదు. తెలంగాణ విషయంలో ఆయన చెప్పని సత్యం లేదు. జాతీయ, అంతర్జాతీయ వేదికల మీద , విశ్వవిద్యాలయాల పరిశోధనా సంస్థల సభలో, సమావేశాల్లో తెలంగాణ రణన్నినాదాన్ని వినింపించిన పోరాట యోధులు.

"మా వనరులు మాకున్నాయి. మా వనరులపై మాకు అధికారం కావాలి. యాచక దశ నుంచి శాసక దశకు తెలంగాణ రావాలి! మా తెలంగాణ మాగ్గావాలి..!! యాభై ఏళ్లుగా ఇదే ఆకాంక్ష.. ఇదే శ్వాస.. ఇదే లక్ష్యం... ఇదే జీవితం.. ఇందులోనే మరణం!" అని ఉద్యమాన్ని శ్వాసించిన మహోపాధ్యాయుడు ప్రొఫెసర్ కొత్త పల్లి జయశంకర్, రెండేళ్లు గొంతు క్యాన్సర్ తో బాధపడ్డారు. మీరు చేయాల్సింది మీరు చేశారు. ఈ సమయంలో నేను ఇక్కడ ఇక ఉండలేను. నేను వరంగల్ కు పోతాను. నన్ను పంపండి' అంటూ ఆయన పుట్టిన గడ్డమీద మమకారంతో వరంగల్ వచ్చారు. ఇంట్లోనే వైద్యులు ఆయనకు అన్నిరకాల వైద్యసేవలు



అందించారు. 2011 జూన్ 6 మంగళవారం రోజున తెల్లవారు జాము నుంచి ఆయన పల్స్ రేట్ పడిపోవడంతో ఆక్సిజన్ అందించారు. చివరకు అదేరోజు ఉదయం 11.30 నిమిషాలకు తుదిశ్వాస విడిచారు.

అధ్యాపకుడిగా ఆయన ఎంతో మందికి మార్గనిర్దేశం చేశారు. వృత్తిపట్ల నిబద్ధతను, తెలంగాణ ఉద్యమం పట్ల చిత్తశుద్ధిని వారిలో నూరిపోశారు. ఎమర్జెన్సీ కాలంలో ఆయన సీకేఎం కళాశాలకు ప్రిన్సిపల్ గా పనిచేశారు. సీకేఎం కళాశాల అంటేనే, జిల్లాలో "విప్లవ విద్యార్థి ఉద్యమానికి" కేంద్రంగా అప్పట్లో పేరుండేంది. విప్లవకవి వరవరరావు లాంటి వాళ్లు ఆ కాలేజీలో అధ్యాపకులుగా వ్యవహరించారు. ఎమర్జెన్సీ గడ్డురోజుల్లో ఆయన కళాశాలను నడిపి, ఎంతో మంది విద్యార్థుల్ని, అధ్యాపకుల్ని ఆయన నిర్బంధం నుంచి కాపాడారు. ఆయన అధ్యాపకుడిగా హన్మకొండలోని మల్టీపర్పస్ స్కూల్లో మొదట తెలుగు బోధించారు. ఒక అధ్యాపకున్ని విద్యార్థులు గుర్తు పెట్టుకోవడం సర్వసాధారణమే కానీ, ఒక అధ్యాపకుడే తన విద్యార్థుల్ని గుర్తుపెట్టుకొని, పేరు పెట్టి పిలవడం, ఒక్క జయశంకర్ సార్ కు సాధ్యం అంటూ ఆయనకు తనకు 35 ఏళ్ల అనుబంధం ఉందని, ప్రముఖ సాహితివేత్త రామశాస్త్రి చెప్పేవారు. జయశంకర్ విద్యార్థుల్లో అనేక మంది దేశ విదేశాల్లో ప్రస్తుతం ప్రముఖ స్థానంలో ఉన్నారు. వీరిలో కేయూ మాజీ ప్రొఫెసర్ ఎన్. లింగమూర్తి, ప్రొఫెసర్ కూరపాటి వెంకట నారాయణ, ప్రొఫెసర్ కే. సీతా రామావు తదితరులు అనేక మందికి ఆదర్శ గురువు జయశంకర్.

## దక్కన్ సొసైటీ లాంటి సంస్థలను ప్రోత్సహించాలి

### సేంద్రియ పద్ధతుల్లో తృణధాన్య పంటలు పండించాలి

### పలువురు రైతుల సూచన

సంగారెడ్డి,ఆగస్ట్5 (ప్రజామంటలు):

రేషన్ షాపుల్లో తృణధాన్యాలు అందుబాటులోకి తీసుకుని రావాలని రైతులు కోరుతున్నారు. ఆరోగ్యానికి తృణధాన్యాలు మంచివి. ఇలాంటి పంటలను ప్రోత్సహించి ప్రజలకు అందుబాటులోకి తేవాల్సి ఉంది. ప్రధానంగా హాస్టళ్లలో విద్యార్థులకు తృణధాన్యాలతో చేసిన పదార్థాలను అందిస్తే బాలలు ధృడంగా అవుతారని వైద్యులు అంటున్నారు. సేంద్రియ పద్ధతిలో తృణధాన్యాలను ఉత్పత్తి చేయడంలో ఉమ్మడి మెదక్ జిల్లాలో దక్కన్ డెవలప్మెంట్ సొసైటీ చేస్తున్న కృషి సర్వత్రా ప్రశంసలు అందుకుంటోంది. దీనిని ఇతర ప్రాంతాలకు కూడా విస్తరించడం ద్వారా వ్యవసాయంలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టవచ్చు. ఈ సొసైటీ ఇచ్చిన సూచనలు పాటించి వ్యవసాయం చేస్తున్న కారణంగా రైతులు లాభాల బాటపడుతున్నారు. అయితే వీరు పండించే పంటలు ప్రజలకు ఎంతో ఆవసరం. ఈ దశలో ఇకపోతే గిరిజనులు ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో చౌక ధరల దుకాణాల ద్వారా జొన్నలు పంపిణీ చేసేందుకు కసరత్తు చేయాలని కోరుతున్నారు. అలాగే, అంగన్‌వాడీ కేంద్రాల్లోని పిల్లలకు చిరు, తృణ ధాన్యాల ఆహారాన్ని అందించాలని కూడా సూచిస్తున్నారు. ఎంపిక చేసిన గ్రామాల్లో కుటుంబానికి 8 కిలోల చొప్పున జొన్నలను సబ్సిడీపై పంపిణీ చేయాలన్నారు. గతంలో జొన్నలు, మక్కలు, గోధుమలు చౌక దుకాణాల్లో దొరికేవి కానీ సబ్సిడీ బియ్యం పథకం వచ్చాక వీటిని పక్కన పెట్టారు. జిల్లా వ్యాప్తంగా అంగన్‌వాడీ కేంద్రాల్లో తృణ ధాన్య ఆహారం అందించేందుకు ప్రతిపాదనలు రూపొందించాల్సి ఉంది. జిల్లాలోని అన్ని అంగన్‌వాడీ కేంద్రాల్లో వీటిని అందుబాటులోకి తీసుకుని రావాలి. గిరిజన జనాభా ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో రేషన్ షాపుల ద్వారా జొన్నలు పంపిణీ చేసే విషయాన్ని పరిశీలించాలి. పైలట్ ప్రాజెక్టులో భాగంగా అంగన్ వాడీ కేంద్రాల్లోనూ చిరు, తృణ ధాన్యాలను పంపిణీ చేస్తే బాగుంటందన్న అభిప్రాయం వస్తోది. అంగన్ వాడీ కేంద్రాలలోని పిల్లలకు చిరు, తృణ ధాన్యాల ఆహారాన్ని అందించడం ద్వారా ఆరోగ్యాన్ని అందించవచ్చు. రాష్ట్ర మంతటా అమలు చేయాలని మహిళా శిశు సంక్షేమ శాఖను కోరుతున్నారు. అయితే చిరు, తృణ ధాన్యాలపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సబ్సిడీని భరించే పరిస్థితి లేదు. పైగా వీటిని అన్ని జిల్లాల్లో తీసుకునే అవకాశం కూడా లేదు. గిరిజన జనాభా ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో దీన్ని అమలు చేస్తే మంచి ఫలితాలు రావచ్చు. రైతులను ప్రోత్సహిస్తే సంప్రదాయంగా తృణ ధాన్యాలను పండించడమే కాకుండా ఎక్కువగా వినియోగిస్తారు.

# సరిహద్దులు దాటుతున్న సబ్సిడీ బియ్యం

### సన్నబియ్యంగా మార్చి అమ్మకం

### వ్యాపారులతో డీలర్ల కుమ్మక్కు ?

నిజామాబాద్,ఆగస్ట్5 (ప్రజామంటలు):

రేషన్ షాపుల్లో సరఫరా చేసే కిలో రూపాయి బియ్యాన్ని తక్కువ ధరకు కొని.. వాటికి పాలిష్ పట్టించి మార్కెట్లో సన్నబియ్యంగా విక్రయిస్తున్నారు. సరిహద్దు గ్రామాల గుండా కర్నాటక, మహారాష్ట్రల్లో ఈ వ్యవహారం సాగుతోంది. రాత్రి వేళల్లో బియ్యాన్ని గోదాం నుంచి ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నట్లు తెలుస్తోంది. గోదాంలో నిల్వ ఉంచిన బియ్యాన్ని ఇతర ప్రాంతాలకు తరలించే బియ్యంలో కలిపే ప్రయత్నాలు నిత్యం జరుగుతున్నాయన్నఆరోపణలు ఉన్నాయి. దీనికి స్థానికంగా ఉన్న కొందరు డీలర్ల సహకారం ఉందన్న ఆరోపణలు ఉన్నాయి. డీలర్లకు కేటాయించే బియ్యాన్ని కొందరు పూర్తి స్థాయిలో తీసుకెళ్లకుండా నిల్వ ఉంచడం వల్ల ఎవరికీ ఎలాంటి ఇబ్బందులు లేకుండా గుట్టుగా ఇతర ప్రాంతాలకు బియ్యం తరులు తున్నాయని తెలుస్తోంది. స్థానికంగా ఉన్న కొందరి నేతల కనుసన్నల్లోనే ఇదంతా సాగుతోందన్న ఆరోపణలు ఉన్నాయి. లారీలు, ఇతర రవాణాల ద్వారా గుట్టు చప్పుడు కాకుండా మన బియ్యాన్ని కర్నాటక, మహారాష్ట్రకు తరలిస్తున్నారు. అధికారులు సైతం చూసీచూడనట్లు వ్యవహరించడంతో పట్టపగలే బియ్యాన్ని ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నారు. వ్యాపారులతో కుమ్మకై బియ్యాన్ని అమ్ముకుంటున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. విజిలెన్సు అధికారులు ఎన్నిసార్లు పట్టుకున్నా దందా మాత్రం ఆగడం లేదు. ఓ వైపు విజిలెన్స్ అధికారులు బియ్యం పట్టుకొని కేసులు నమోదు చేసుండగానే మరో చోట బియ్యం ఇతర ప్రాంతాలకు తరలుతోంది. పౌరసరఫరాల గోదాం అధికారులు పరోక్షంగా సాయం చేస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. కిలో



ఒక్క రూపాయికి లభించే బియ్యాన్ని చిన్న పాటి వ్యాపారులు రూ.10లకు పైగా వెచ్చించి ఆటోల్లో ఇక్కడి తరలిస్తున్నారు. తనిఖీ కేంద్రాలు, చెక్‌పోస్టులు బియ్యం వ్యాపారులకు వరంగా మారాయి.

# జిఎస్టీపై ఎన్‌డిఎ నేతలు నిదీయలేరా ?

తుమ్మినా...దగ్గినా జిఎస్టీ.. ఇప్పుడు జిఎస్టీతో దేశ ప్రజలు కుదేలవుతున్నారు. ఏది కొన్నా..తిన్నా జిఎస్టీ వదలడం లేదు. ఫెవికాల్ లాగా అతుకక్కు పోతున్నది. జిఎస్టీ కారణంగా అనేక రంగాలు కుదేలవుతున్నా పట్టించుకోవడం లేదు. విప్లవాత్మక నిర్ణయమని చెప్పుకుంటూ...తీసుకుని వచ్చి..ప్రజలపై రుద్దిన జిఎస్టీ వారి మెడకు గుదిబండగా మారింది. సామాన్యులు, మధ్య తరగతి వారు జలగల్లా పీల్చబడుతున్నారు. జిఎస్టీని విప్లవాత్మకమైన నిర్ణయంగా, ఆర్థిక చోదకశక్తిగా అభివర్ణించుకుంటున్న మోడీ ప్రభుత్వం ప్రజల జీవితాలను ఇది ఎలా నాశనం చేస్తుందో తెలుసుకోవడం లేదు. దీనిపై కనీసం సమీక్షించడం లేదు. బిజెపి నేతలు క్షేత్రస్థాయిలో దీని ప్రభావంతో చితికిపోతున్న ప్రజల ఆర్థిక పరిస్థితిని కేంద్రం దృష్టికి తీసుకుని రావడం లేదు. ఇది కేవలం ఉన్నతవర్గాలకు అన్న ప్రచారంతో మోడీ ప్రభుత్వం, ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ తప్పించుకుంటున్నారు. ప్రధానంగా, ఇన్సూరెన్స్ రంగం, నిర్మాణ రంగం, రియల్ రంగాలను ఇది పూర్తిగా దెబ్బతీస్తోంది. ఈ ప్రభావం మధ్యతరగతి జీవితాలను ఛిద్దరం చేస్తోంది. ఈ తరుణంలో కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ, పశ్చిమ బెంగాల్ సిఎం మమత ఆ బెనర్జీలు తొలిసారి జిఎస్టీ వాతలపై స్పందించారు. నిజానికి కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అనుసరిస్తోన్న ఆర్థిక విధానాలు, పన్నుల శ్లాబ్, గూడ్స్ సర్వీస్ టాక్స్ (జిఎస్‌టి) వసూలు చేస్తున్న తీరు అత్యధిక శాతం ప్రజలకే కాదు, సహచర కేంద్ర మంత్రులకు కూడా సంతృప్తి కలిగించడం లేదు. ఇప్పుడు తాజాగా కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ తన అభిప్రాయాన్ని నిర్మొహ మాటంగా చెప్పారు. తరవాత మమతా బెనర్జీ గళమెత్తారు. జీవితబీమా, ఆరోగ్యబీమా ప్రీమియం చెల్లింపుల పై 18శాతం జిఎస్‌టిని వసూలు చేస్తుండటాన్ని వీరు వ్యతిరేకించారు. దీన్ని వెంటనే ఉపసంహరించు కోవాలని కోరుతూ సీతారామన్‌కు గడ్కరీ లేఖ రాశారు.వెంటనే మమతా బెనర్జీ కూడా ఇదే విషయాన్ని బహిరంగంగా ప్రకటించారు. ఈ క్రమంలో ఇప్పుడు ఎన్‌డిఎ ప్రభుత్వంలో భాగస్వామిగా ఉన్న చంద్రబాబు నాయుడు, నితీశ్ కుమార్ తదితరులంతా లేవనెత్తాలి. జిఎస్టీ వల్ల ఏయే రంగాలు, ప్రజలు ఎంతగా దెబ్బ తింటున్నారో చెప్పాలి. ప్రధాని మోడీతో చర్చించాలి. తెలుగు రాష్ట్రాలనుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న కేంద్రమంత్రులు రామ్మోహన్ నాయుడు, పెమ్మసాని, వర్మ, కిషన్ రెడ్డి, బండి సంజయ్‌లు కూడా కేంద్రం దృష్టికి తీసుకుని వెళ్లాలి. బిజెపి ఎంపిలు ముందు వరసలో నిలవాలి. అలాగే నిర్మాణరంగంపైనా జిఎస్టీ వసూళ్లు దారుణంగా ఉన్నాయి. దీంతో మధ్యతరగతి ప్రజలు ఇల్లు కొనుక్కోలేని దుస్థితిలో ఉన్నారు. నిర్మాణరంగంపై జిఎస్టీని తగ్గిస్తే తప్ప మధ్య తరగతి ప్రజలు సొంతింటి కలను సాకారం చేసుకోలేరు. ఇనుము, సిమెంట్, ప్లైవుడ్, పెయింట్స్ లాంటి వాటిపై విపరీతంగా జిఎస్టీ వసూళ్లు చేస్తున్నారు. జిఎస్టీ భారాలపై గడ్కరీ, మమతా బెనర్జీలు వెలిబుచ్చిన అంశం ఇప్పుడు చర్చనీయాంశమవుతోంది. సాక్షాత్తు కేంద్ర మంత్రే జిఎస్‌టిని ఉపసంహరించుకోవాలని సూచించడం ప్రభుత్వాన్ని ఒక విధంగా హెచ్చరించ డమే. జీవిత బీమా, ఆరోగ్య బీమా ఈ రెండిటిపైనా జిఎస్‌టిని విధించడం ముఖ్యంగా సీనియర్ సిటిజన్లకు ఇబ్బందికరంగా పరిణమించిందని పేర్కొన్నారు. మెడికల్ ఇన్సూరెన్స్ ప్రీమియంపై ఏకంగా 18 శాతం జిఎస్‌టి విధించడం దేశప్రజల ఆరోగ్యభద్రతను ప్రభావితం చేస్తున్నట్టు గడ్కరీ అభిప్రాయపడ్డారు. ప్రతి కుటుంబానికి అత్యంత అవసరమైన మెడికల్ ఇన్సూరెన్స్ ప్రీమియం చెల్లింపులపై జిఎస్‌టి వసూలు చేయడం ప్రతిబంధకంగా మారిందని లేఖలో స్పష్టం చేశారు. ప్రీమియం చెల్లింపులపై జిఎస్‌టిని విధించడం తో బీమారంగం తీవ్రంగా దెబ్బతింటోందని, నాగపూర్ డివిజనల్ లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్(ఎల్‌ఐసి) ఎంప్లాయిస్ యూనియన్ నితిన్ గడ్కరీకి ఇటీవలనే ఓ వినతి పత్రాన్ని సమర్పించింది. అది గడ్కరీని తీవ్రంగా ప్రభావితం చేసింది. నాగ్‌పూర్ నుంచే నితిన్ గడ్కరీ లోక్‌సభకు ఎన్నికైన సంగతి తెలిసిందే. జీవిత బీమా ప్రీమియంపై జిఎస్‌టి విధించడం అంటే ప్రజలను అనిశ్చిత వాతావరణంలోకి నెట్టేసినట్టయిందని, కుటుంబానికి ఎంతో కొంత రక్షణ కల్పించాలనుకునే ప్రతి మధ్యతరగతి కుటుంబీకుడు దీనివల్ల తన నిర్ణయాన్ని వెనక్కు తీసుకుంటున్నాడని,నాగ్‌పూర్ డివిజనల్ లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఎంప్లాయిస్ యూనియన్ స్పష్టం చేసింది. ప్రీమియంపై జిఎస్‌టి ఎత్తివేస్తే వారిని మళ్లీ జీవిత బీమా, ఆరోగ్య బీమా కవరేజీల వైపు ఆకర్షితులను చేయవచ్చని తేల్చిచెప్పింది. ఇదే విషయాన్ని నితిన్ గడ్కరీ.. నిర్మలా సీతారామన్‌కు రాసిన లేఖలో వివరించారు. గడ్కరీ లేక రాసిన ఒకటి రెండు రోజుల్లోనే మమతా బెనర్జీ కూడా తీవ్రంగా స్పందించారు. ముందుగా ఈ రెండు విషయాల్లో జిఎస్టీ తొలగించాలని గళం వినిపంచారు. ఈ క్రమంలో ఇప్పుడు కేంద్రమంత్రులు కూడా దీనిపై గళం విప్పాలి. విపక్షనేత రాహుల్ జిఎస్టీ గురించి మాట్లాడుతుంటే అధికార పక్షం ఎదురుదాడి చేసింది. దీనిగురంచి నిర్మలా సీతారామన్ కనీసం ప్రస్తావన కూడా చేయలేదు. నెలక లక్షా 60 వేల కోట్ల కనీస రాబడి రావడంతో జిఎస్టీ గురించి చంకలు గద్దుకుంటున్న పాలకులు , దీనివల్ల ప్రజలు పడుతున్న ఇబ్బందులను పట్టించుకోవడం లేదు. ఎసి గదుల్లో కూర్చుని, విమానాల్లో తిరుగుతూ.. ప్రజల సొమ్ములతో జీతాలు పెన్షన్లు తీసుకుంటున్న ఎంపిలకు, మంత్రులకు జిఎస్టీ బాధలు పట్టడం లేదు. చేనేతపై జిఎస్టీ తొలగించాలని గతంలో అనేక విన్నాపాలు వచ్చినా పట్టించుకోలేదు. పాలు,పెరుగులను కూడా వదలకుండా పన్నులు వేయడం జుల్లు పన్నును జ్ఞప్తికి తెస్తున్నది. ఈ విషయం లో పాలకులు జిఎస్టీపై చర్చించాలి. ఇదిలా ఉండగా బీమా ఉత్పత్తులపై, ముఖ్యంగా ఆరోగ్యం, టర్మ్ ఇన్సూరెన్స్‌పై జిఎస్‌టిని హేతుబద్ధీకరించాల్సిన అవసరం ఉందని మాజీ ఆర్థికసహాయ మంత్రి జయంత్ సిన్హా నేతృత్వంలోని పార్లమెంటరీ కమిటీ సిఫార్సు చేసింది. రూ. 40 వేల కోట్ల నుంచి 50 వేల కోట్లగా నిర్ణయించిన బీమా పరిశ్రమ మూలధన అవసరాలను తీర్చడానికి ప్రభుత్వం తరపున రిజర్వుబ్యాంక్ ఆఫ్ ఇండియా 'ఆన్ ట్యాప్ ' బాండ్లను జారీ చేయవచ్చని కూడా సూచించింది. జిఎస్‌టి అధిక రేట్ల వలన ప్రీమియం భారం అధికమవుతుందని, ఇది బీమా పాలసీలను పొందడంలో ఆటంకానికి దారి తీస్తున్నదని కమిటీ సూచించింది. ఆరోగ్యబీమా ప్రీమియంలపై జిఎస్‌టి ఉపసంహరణ సూచనను పరిశీలించాలని ఆర్థికమంత్రి సీతారామన్‌ను అభ్యర్థించడం ఇదే మొదటిసారి కాదు. వ్యక్తిగత ఆరోగ్య బీమా పాలసీలపై జిఎస్‌టిని 18శాతం నుంచి 5 శాతానికి తగ్గించాలని ఈ ఏడాది జూన్‌లో కాన్ఫెడరేషన్ ఆఫ్ జనరల్ ఇన్సూరెన్స్ ఏజెంట్స్ అసోసియేషన్స్ ఆఫ్ ఇండియా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. అయితే ఇలాంటి రంగాలపై అసలు జిఎస్టీ విధించడమే అన్యాయం. అలాగే నిర్మాణ రంగాన్ని ప్రోత్సహించేందుకు కూడా జిఎస్టీని హేతుబద్ధీకరించాల్సి ఉంది. లేకుంటే ప్రజలు ఇళ్లు కొనుక్కోవడం దుర్లభం కాగలదు.జిఎస్టీతో ఆదాయం పెరిగిందని చంకలు గుద్దుకుంటున్న కేంద్రం దుబారా ఖర్చులు మాత్రం తగ్గించుకోవడం లేదు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నిర్వాకం వల్ల పన్నులు కట్టలేక మధ్యతరగతి ప్రజల నడ్డి విరుగుతోంది. పన్నులు కట్టే ప్రజలకు జవాబుదారీ లేకుండా పోతోంది.

# ప్రతి ఇల్లు, గ్రామం, పట్టణం స్వచ్ఛంగా, పచ్చగా ఉండాలి

**పారిశుధ్య నిర్వహణ, పచ్చదనం పెంపు లక్ష్యాలుగా స్వచ్ఛదనం-పచ్చదనం: కలెక్టర్ బి. సత్య ప్రసాద్**

జగిత్యాల రూరల్ ఆగస్ట్ 05 (ప్రజామంటలు):
ప్రతి ఇల్లు, గ్రామం, పట్టణం స్వచ్ఛంగా.. పచ్చగా ఉండాలని కలెక్టర్ బి. సత్య ప్రసాద్ ఆకాంక్షించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పచ్చదనం.. స్వచ్ఛదనం కార్యక్రమంలో భాగంగా మొదటి రోజు లక్ష్మీపూర్ లో కార్యక్రమాన్ని చేపట్టగా, కలెక్టర్ బి, సత్య ప్రసాద్ హాజరయ్యారు. అనంతరం లక్ష్మీపూర్ నుంచి గ్రామ పంచాయతీ కార్యాలయం దాకా చేపట్టిన ర్యాలీ లో పాల్గొన్న కలెక్టర్, డీపీఓ రఘు వరుణ్, మహిళా సంఘాల బాధ్యులు, విద్యార్థులు పాల్గొని, నినాదాలు చేశారు. స్వచ్ఛదనం – పచ్చదనం కార్యక్రమం క్రింద ఆగస్టు 5 నుంచి 9 వరకు చేపట్టాల్సిన కార్యక్రమాల వివరాలను జిల్లా పంచాయతీ అధికారి రఘు వరుణ్ వివరించారు. పలువురు రైతులకు సేంద్రియ ఎరువుల పంపిణీ చేశారు. అనంతరం ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించండి. ఈ సందర్భంగా పారిశుధ్య నిర్వహణ పచ్చధనం పెంపు లక్ష్యాలతో ప్రభుత్వం ఆగస్టు 5 నుంచి 9 వరకు స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమాన్ని అమలు చేస్తుందని అన్నారు. సీజనల్ వ్యాధుల నియంత్రణకు చేపట్టాలని అలాగే వీది కుక్కలు పట్ల జాగ్రత్తగా ఉండాలని . మిగిలిన ఆహారం తడి చెత్తను వేరువేరుగా చేసి ట్రాక్టర్ లోని వెయ్యాలని వీధిలో గాని డ్రైనేజీ గాని పడేయరాదని కోతుల బెడద నుండి కూడా పరిశుభ్రంగా ఉండడం వల్ల తగ్గించవచ్చు అని సూచించారు. స్వచ్ఛదనం – పచ్చదనం కార్యక్రమం ద్వారా మన ఇంటిని ఎలా శుభ్రంగా ఉంచుతామో అదే విధంగా మన గ్రామాన్ని పరిసరాలను పరిశు భ్రంగా ఉంచుకోవాలని కలెక్టర్ తెలిపారు. ప్రజలు పెద్ద ఎత్తున స్వచ్ఛందంగా ఈ కార్యక్రమంలో పాల్గొని ప్రభుత్వ లక్ష్యాన్ని సాధించాలని కలెక్టర్ పిలుపు నిచ్చారు. అనంతరం తల్లిపాల వారో త్సవాలు పాల్గొని








పలువురి పిల్లలకు అన్నప్రసానం చేశారు. మేడిపల్లి మండల ప్రజా పరిషత్ కార్యాలయం లో స్వచ్ఛదనం – పచ్చదనం పాల్గొన్నారు. తల్లిపాల వారోత్సవాలు పాల్గొని పలువురు పిల్లలకు అన్నప్రసాన చేశారు.
స్వచ్ఛదనం – పచ్చదనం కార్యక్రమంలో మంచి ఫలి తాలు సాధించాలని, నర్సరీ లో మంచి మొక్కలు అందుబాటులో ఉన్నాయని, అవసరమైన మేర గ్రామంలో పచ్చదనం పెంచేందుకు ప్రణాళిక రూపొం దించాలని అన్నారు. నిర్దేశిత షెడ్యూల్ ప్రకారం స్వచ్ఛదనం – పచ్చదనం కార్యక్రమాలను ప్రతి రోజు పక్కాగా నిర్వహించి రాష్ట్రంలోనే మన జిల్లా ప్రధమ స్థానంలో ఉండే విధంగా కృషి చేయాలని , ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తి స్థాయిలో తగ్గించాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. పారిశుధ్య నిర్వహణ పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలి సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో, మధు డిడబ్ల్యుఓ నరేష్, డిపిఓ, రఘు వరుణ్, ఎంపీడీవో, ఎంపీఓ, పంచాయతీ సెక్రెటరీ, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# లెజెండరీ అవార్డుకు ఎంపిక జర్నలిస్ట్ సురేష్



రాయికల్ ఆగస్ట్ 05 (ప్రజామంటలు):
ప్రముఖ సేవా సంస్థ అయినా అభిలాష హెల్పింగ్ హాండ్స్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో భారత మాజీ ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ, స్వాతంత్రం సమరయోధుడు అల్లూరి సీతారామరాజు స్మారక దినాన్ని పురస్కరించుకొని పలు రంగాల్లో సేవలందించి ప్రతిభ వంతులకు ఈనెల 10 తేదీన లెజెండరి అవార్డులు ప్రధానం చేయనున్నారు.ఇందులో భాగంగా జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణానికి చెందిన జర్నలిస్ట్ గంగాధరి సురేష్ ను కోడి రామకృష్ణ లెజెంట్ అవార్డుకు ఎంపిక చేసినట్లు ఆ సంస్థ వ్యవస్థపాక అధ్యక్షురాలు డాక్టర్ ఎస్. సరోజనమ్మ తెలిపారు.ఈ నెల 10 తేదీ రోజున హైదరాబాద్ రవీంద్రభారతిలో ప్రముఖులు, విశిష్ట అతిథుల చేతుల మీదుగా ఈ అవార్డు ను అందుకోనున్నారు. ఈ అవార్డు కి ఎంపిక అయినందుకు గాను జర్నలిస్టు, అధికారులు, ప్రజా ప్రతినిధులు సురేష్ ను అభినందించారు. ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ ఈ అవార్డుకి ఎంపిక చేసినందుకు ఫౌండర్ ప్రెసిడెంటు, అభిలాష హెల్పింగ్ హాండ్స్ ఆర్గనైజేషన్ చైర్మన్ డాక్టర్ ఎస్. సరోజనమ్మ కు కృతజ్ఞతలు తెలిపారు.

## గొల్లపల్లిలో ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు, అధికారులు



గొల్లపల్లి ఆగస్ట్ 05 (ప్రజామంటలు):
గొల్లపల్లి మండలం లోని అన్ని గ్రామాల్లో సోమవారం స్వచ్ఛదనం, పచ్చదనం కార్యక్రమం ను అధికారులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో స్వచ్ఛతనం, పచ్చదనం కార్యక్రమాలపై విద్యార్థులతో అవగాహన ర్యాలీ నిర్వహించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ఇళ్ల పరిసర ప్రాంతాల్లో నీటి నిలువ లేకుండా చూసుకోవాలని, చెట్లను విరివిగా నాటాలని మండల ప్రత్యేక అధికారి సాయిబాబా ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి సాయిబాబా తాసిల్దార్ మహమ్మద్ జమీరుద్దీన్, డిప్యూటీ తాసిల్దార్ వినోద్, ఎంపీడీవో రాంరెడ్డి, ఏవో బొట్ల కరుణ, మండల విద్యాధికారి జమున దేవి, ఏపీఎం త్రివేణి, ఆయా గ్రామాల ప్రత్యేక అధికారులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, పంచాయతీ కార్యదర్శులు, కారోబార్లు, అంగన్వాడి టీచర్లు ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

## బడులకు ఉచిత విద్యుత్ ,సర్వీస్ పర్సన్ నియామకం సంతోషం సీఎంకు కృతజ్ఞతలు



జగిత్యాల ఆగస్ట్ 05 (ప్రజామంటలు):
తెలంగాణ రాష్ట్రంలోని ముప్పై వేయిల ప్రభుత్వ, పంచా యతీరాజ్, గురుకుల పాఠశాలల్లో ఉచిత విద్యుత్ సౌకర్యం కల్పించినందుకు గౌరవ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి తెలంగాణ రాష్ట్ర కంట్రీబ్యూటరీ పెన్షన్ స్కీం ఎంప్లాయిస్ యూనియన్ జగిత్యాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు గంగాధరి మహేష్,సర్వ సతీశ్ కోశాధికారి గొల్లపల్లి మహేష్ గౌడ్ కృతజ్ఞతలు తెలుపుతూ సోమవారం జగిత్యాలలో పత్రిక ప్రకటన విడుదల చేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా పాలన లో ఇచ్చిన హామీ మేరకు అన్ని పాఠశాలల్లో పారి శుద్ధ్య కార్మికులను నియమిస్తున్నట్లు ప్రకటించడం కోసం 79 కోట్ల నిధులు కేటాయించడం మరియు పాఠశాలలకు ఉచిత విద్యుత్ తో పాటు జాబ్ క్యాలెండర్ లో వచ్చే ఫిబ్రవరి లో మరోసారి డి ఎస్ సి ని ప్రకటించడం పట్ల సీఎంకు కృతజ్ఞతలు తెలిపారు.



## ఎస్ఎంహెచ్ సాంఘిక సంక్షేమ వసతి గృహ సమస్యలు పరిష్కరించాలి

జనగామ ఆగస్ట్ 05 (ప్రజామంటలు):
కెవిపిఎస్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సాంఘిక సంక్షేమ హాస్టల్ సమస్యలు పరిష్కరించాలని కలెక్టర్ కార్యాలయంలో ఏవో రవీందర్ వినతి పత్రం అందజేశారు.అనంతరం బోట్ల శేఖర్ తూటి దేవదానం మాట్లాడుతూ.... జనగామలోని అన్ని హాస్టల్లో సర్వే నిర్వహించి సర్వేలలో విద్యార్థులు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారు. కనీసం భోజనం కూడా సరిగ్గా లేక ఖాళీ కడుపుతో పడుకుంటున్నామని ఇబ్బంది పడ్డారు. అలాగే బాత్రూం సరిగా లేక మంచినీరు తాగుదామంటే నీరు సరిగా లేక నల్ల నీళ్లు తాగి కడుపు నింపుకున్న పరిస్థితి జనగామలోనెలకొన్నదన్నారు. అధికారులు స్పందించి అన్ని హాస్టల్ మౌలిక సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షురాలు పల్లెర్ల లలిత గడ్డం యాదగిరి, సహాయ కార్యదర్శులు మారపాక రమేష్ ఆరూరి కృష్ణ, మహిళా కన్వీనర్లు ఎండి హాతీయ సుల్తానా, నక్క మంజుల తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛదనం -పచ్చదనం పై మున్సిపల్ అత్యవసర సమావేశం



జనగామ ఆగస్ట్ 05 (ప్రజామంటలు):
జనగామ మున్సిపల్ చైర్ పర్సన్ పోకల జమున అధ్యక్షతన స్వచ్ఛదనం -పచ్చదనం పై సోమవారం మున్సిపల్ అత్యవసర సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మొదటగా కౌన్సిలర్ సుధ మాట్లాడుతూ.... మా వార్డులో మోరీల నుండి తీసిన చెత్తను తీయడం లేదని, దానివల్ల వార్డు ప్రజలకు ఇబ్బంది అవుతుందని అన్నారు. బిజెపి మున్సిపల్ ఫ్లోర్ లీడర్ మహంకాళి హరిశ్చంద్ర గుప్త మాట్లాడుతూ.... స్వచ్ఛ ధనం పచ్చదనం పై సమావేశం ఏర్పాటు చేసే అధికారులు ఎవరూ రాలేదని ఈ విషయం ఎవరితో మాట్లాడాలని, వార్డు కు ప్రత్యేక లేబర్ ఏర్పాటు ద్వారానే స్వచ్ఛతనం పచ్చదనం దిగ్విజయం అవుతుందని, లేబర్ లేకుండా పని చేయలేమని లేబర్ ని కేటాయించాలని ఉన్నదానికి చైర్పర్సన్ లేబర్ ఇవ్వడం కుదరదని అన్నారు. వార్డులో కుక్కల బాధ కోతుల బాధ గుంతల రోడ్డు సిసి రోడ్లు, డ్రైనేజీ లు లేక వార్డు ప్రజలు ఇబ్బంది పడుతున్నారని, ఇప్పుడు వార్డు ప్రజల దగ్గరికి ఏమని పోవాలని వెంటనే గతంలో పట్టణ ప్రగతిలో తీర్మానం చేసిన వాటిని అమలు చేయాలని కోరారు. ఈ సందర్భంగా సమస్యలపై మాట్లాడుతుంటే కౌన్సిలర్ బొట్ల శ్రీనివాస్ అడ్డుపడ్డాడు. ఈ సందర్భంగా హరిచంద్రగుప్త మా వార్డు సమస్యల నేను మాట్లాడుతున్నాను నీకు సంబంధం లేదు అని పోడియం దగ్గరికి వెళ్లి చైర్మన్ నేను మాట్లాడుతున్న అడ్డుపడమేందని అన్నారు. ఇద్దరిని చైర్పర్సన్ సముదాయించారు. తదుపరి కౌన్సిలర్ సుమలత స్వరూప ఉడుగుల శ్రీలత మాట్లాడుతూ లేబర్ లేకుంటే వాటిలో మేము ఏమి పని చేయలేము అని వెంటనే లేబర్ ఏర్పాటు చేయాలన్నారు . ఈ విషయం కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామని చైర్ పర్సన్ అన్నారు. ఈ సందర్భంగా కమిషనర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఈ ఐదు రోజుల కార్యక్రమం వార్డు గౌరవ సభ్యులు మరి సంబంధిత అధికారులు అందరు కూడా పూర్తిస్థాయిలో పనిచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు వంగాల కళ్యాణి జక్కుల అనిత, మల్లేష్, రామచందర్, అరుణ, గుర్రం భూలక్ష్మి, పాక రమ, జూకంటి లక్ష్మి తదిరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమం విజయవంతం చేయాలి

## గ్రామ ప్రత్యేక అధికారి రాజశేఖర్ రెడ్డి



చిగురుమామిడి ఆగస్ట్ 05 (ప్రజామంటలు): పారిశుధ్య నిర్వహణ, గ్రీనరీ పెంపు లక్ష్యంగా ప్రభుత్వం స్వచ్ఛదనం – పచ్చదనం కార్యక్రమాన్ని నిర్వహించారు. సోమవారం చిగురు మామిడి మండలం ఇందుర్తి గ్రామంలో గ్రామపంచాయితీ వద్ద స్వచ్ఛదనం–పచ్చదనం కార్యక్రమాన్ని గ్రామస్తులు తో కలిసి గ్రామ ప్రత్యేక అధికారి ఎంపిఓ బండ రాజశేఖర్ రెడ్డి ప్రారం భించారు. అనంతరం ప్రభుత్వ పాఠశాల నుండి గ్రామ పంచాయతీ వరకు అవగాహన ర్యాలీ విద్యార్థులతో గ్రామస్తులు వివిధ శాఖల అధికారులు నిర్వహించారు గ్రామసభలో ప్రత్యేక అధికారి ఎంపిఓ బండ రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ మాట్లా డుతూ పారిశుధ్య నిర్వహణ గ్రీనరీ పెంపు లక్ష్యాలతో ప్రభుత్వం ఆగస్టు 5 నుంచి 9 వరకు స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమాన్ని అమలు చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజలను పెద్ద ఎత్తున భాగస్వామ్యం చేయాలనే లక్ష్యంతో ముందస్తుగా ర్యాలీ చేపట్టామని తెలిపారు. స్వచ్ఛదనం – పచ్చదనం ర్యాలీలో వివిధ పాఠశాల విద్యార్థులు, కళాకారులు, మెప్మా మహిళా సంఘాల పెద్ద ఎత్తున పాల్గొన్నారు, వీరు ఇంటికి వెళ్లిన తరువాత ఆ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, నీరు నిల్వ ఉండకుండా చూడాలని, గ్రీనరీ పెంచే దిశగా మొక్కలు నాటి వాటిని పూర్తి స్థాయిలో సంరక్షించాలన్నారు. నిర్దేశిత షెడ్యూల్ ప్రకారం స్వచ్ఛదనం – పచ్చదనం కార్యక్రమాలను ప్రతి రోజు ఉదయాన్నే పక్కాగా కార్యక్రమం నిర్వహించి గ్రామాల్లో ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తి స్థాయిలో నిషేధించాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఇనుకొండ వెంకటరమణా రెడ్డి ప్రధానోపాధ్యాయురాలు జయప్రభ లక్ష్మీ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ గాదే రఘునాథ్ రెడ్డి అంగన్వాడీలు సిఏలు ఎ.ఎన్.ఎం కవిత ఆశ కార్యకర్తలు కాంగ్రెస్ నాయకులు మాజీ ప్రజా ప్రతి నిధులు,అధికారులు,విద్యార్థినివిద్యార్థులుతదితరులు పాల్గొన్నారు.

# చెట్లను పెంచడం ప్రతి ఒక్కరి బాధ్యత

## జమ్మికుంట మున్సిపల్ వైస్ చైర్పర్సన్ దేశిని స్వప్న కోటి

జమ్మికుంట ఆగస్ట్ 05 (ప్రజామంటలు):
జమ్మికుంట మున్సిపల్ పరిధిలో కొత్తపల్లి 19 వార్డులో రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు స్వచ్ఛదనం – పచ్చదనం కార్యక్రమాన్ని సోమవారం దేశిని స్వప్నకోటి వైస్ చైర్ పర్సన్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈరోజు నుండి ఐదు రోజుల వరకు స్వచ్ఛదనం పచ్చదనం అనే కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించడం జరుగుతుంది ఈరోజు రోడ్లు శుభ్రపరచుట దోమల నివారణ కోసం ఆయిల్ బాల్స్ నీళ్లు నిలున్నకాడ వేయడం అంగన్వాడి సెంటర్ ను సందర్శించడం ప్లాస్టిక్ వాడకానికి వ్యతిరేకంగా ప్రజలకు అవగాహన కల్పించడం వ్యక్తిగత పరిశుభ్రత సీజన్ వ్యాధులు రాకుండా ఉండడం కోసం అవగాహన కల్పించడం పలు అంశాలపై ఈరోజు ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో వార్డు ఇంచార్జ్ శ్రీకాంత్ 19 వ వార్డు ఆర్పీలు జేరిపోతుల సృజన ఎం.డి. భాను అంగన్వాడి టీచర్ రమ, ఏఎన్ఎం లు ఆశా వర్కర్లు మున్సిపల్ జవాన్ కిరణ్ మున్సిపల్ సిబ్బంది, వాడ ప్రజలు పాల్గొన్నారు.





## శ్రీ లక్ష్మీ గణపతి యూత్ ఆద్వర్యంలో కళాకారుడి కుటుంబానికి నిత్యావసర సరుకులు అందజేత

చిగురుమామిడి ఆగస్టు 05 (ప్రజామంటలు):
నిరుపేద కుటుంబం అయిన చిగురుమామిడి మండలం ఇందుర్తి గ్రామనికి చెందిన సీనియర్ కళాకారుడు అనగోని ప్రర్షయ్య గౌడ్ ఇటివల మృతి చెందిగా ఆ కుటుంబానికి శ్రీలక్ష్మీ గణపతి యూత్ ఆద్వర్యంలో నిత్యావసర సరుకులు, ఆర్థికసాయం గా యూత్ అసోసియేషన్ అందరూ కలిసి తోటి యూత్ సభ్యునికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. యూత్ లో ఏ సభ్యునికి ఏ కష్టం వచ్చినా ముందు ఉంటామని చెప్పారు. ఈ కార్యక్రమం లో నము సంతోష్, నడిగొట్టు కిరణ్, కూన సంపత్, హెూటల్ నవాబ్, పోతరవేని కుమార్, పోతరవేని మహేష్, బత్తినీ శేఖర్, కూన సతీష్, సందేవేణి నగేష్, శవణపెల్లి కిరణ్,బుర్ర అన్వేష్, కన్నం శ్రీనివాస్, తాళ్ళ వంశిక్రిష్ణ, బుర్ర రాజు, ఎంబరీ రాకేష్, పోతరవేణి వంశీ, నము సాత్విక్, యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రావణం.. శుభకరం..

## శివాలయంలో భక్తుల పూజలు

## భక్తులతో ఆలయాల్లో సందడే సందడి



జనగామ ఆగస్ట్ 05 (ప్రజామంటలు):
శ్రావణమాసం సోమవారం శ్రీ మహా దేవస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రావణ శోభ సంతరించుకుంది ప్రత్యేక పూజలు అభిషేకాలు వ్రతాలు నోములు ఏర్పాటు చేశారు మహిళలు అత్యంత భక్తిశ్రద్ధలతో ఉపవాస దీక్ష చేస్తూ శివుడికి ఇష్టమైన సోమవారం రావడంతో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ పూజారి పిండి పూలు శ్రీనివాస్ శర్మ నేపథ్యంలో తీర్థ ప్రసాదాలు అంద జేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ కూరెళ్ళ పెద్ద ఉపేందర్ గుప్తా రేణుక దంపతులు, మాజీ ఎంపీపీ వై. కుమార్ గౌడ్ సీనియర్ జర్నలిస్టు చింతకింది కృష్ణమూర్తి నేత, భాను, జి. పరశురాములు గౌడ్, గ్రామ ప్రముఖులు, వ్యాపారవేత్తలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## సీసీ నగర్ బస్తీ దవాఖన సందర్శించిన డీఎంహెచ్ఓ వెంకట్



సికింద్రాబాద్ ఆగస్ట్ 05 (ప్రజామంటలు):
బన్సీలాల్ పేట్ డివిజన్ పరిధిలోని చాచా నెహ్రూనగర్ లోని బస్తీ దవాఖానా ను పచ్చదనం%–%స్వచ్ఛదనం కార్యక్రమంలో భాగంగా సోమవారం జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి డాక్టర్. వెంకట్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆసుపత్రి పరిసరాలను, ఫార్మసీ గదిని, రోగులు వేచి ఉండు గదిని పరిశీలించారు. పేషంట్ల సందర్శన, వసతి సౌకర్యాల గురించి వైద్యుడు డాక్టర్.రాజేష్ ను వివరాలు అడిగి తెలుసుకున్నారు.బస్తీ దవాఖానలో అందుతున్న సేవలను రోగుల ద్వారా తెలుసుకున్నారు. ఆసుపత్రి నిర్వహణ,రోగులకు అందుతున్న సేవల విషయమై డాక్టర్.రాజేష్ ను అభినందించారు. కార్యక్రమంలో లాలాపేట్ క్లస్టర్ ఎస్ పీ హెచ్ ఓ డాక్టర్.జయశ్రీ పాల్గొన్నారు.

## నేడే మచ్చుపహాడ్ లో అరుణ కీర్తి పతాక రచించిన

# 'బతుకు సంతకం' పుస్తకం ఆవిష్కరణ



జనగామ ఆగస్ట్ 05 (ప్రజామంటలు):
జనగామ జిల్లా నర్మెట మండలం మచ్చుపహాడ్ గ్రామంలో ఈనెల 6న శ్రీకరాదుల వెంకటరెడ్డి ఆర్ట్స్ ఫౌండేషన్ సంస్థ ఆధ్వర్యంలో హనుమకొండ వాసి ప్రముఖ రచయిత్రి, గాయని శ్రీమతి అరుణ కీర్తి పతాక రచించిన బతుకు సంతకం పుస్తకం ఆవిష్కరణ కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్ జనగామలో సొమవారం కవులు,కళాకారులు ఆవిష్కరించారు. మంగళవారం ఉదయం 11:30 గంటలకు సంస్థ గౌరవ సలహాదారులు, వరంగల్ పూర్వ మేయర్ డాక్టర్ టి రాజేశ్వర రావు ఆవిష్కరిస్తారు. ఆయుర్వేద వైద్య నిపుణులు, డాక్టర్ ఎ. సమ్మి రెడ్డి రాంపల్లి మల్లికార్జున రావు సభకు అధ్యక్షత వహిస్తారు. అడ్వకేట్ సౌమిత్రి లక్ష్మీనాచార్యులు ముఖ్యఅతిథిగా హాజరౌతున్నారు.ప్రపంచ శాంతి పండుగ వ్యవస్థాపకులు, ప్రముఖ కవి మహమ్మద్ సిరాజుద్దీన్ పుస్తక సమీక్ష చేస్తారు. అతిధులుగా సంస్థ ప్రధాన కార్యదర్శి గంకిడి మల్లారెడ్డి, కవి, గాయకులు కరాదుల జనతా ప్రభంజన్ రెడ్డి, భార్గవ రామ్ రెడ్డి, పాల్గొంటున్నారు. అధిక సంఖ్యలో సాహితీ మిత్రులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అరుణ కీర్తి పతాకారెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో కవులు, కళాకారులు జి. కృష్ణ, లగిశెట్టి ప్రభాకర్, అయిలా సోమనర్సింహచారి, పెట్లోజు సోమేశ్వరాచారి, పొట్టబత్తిని భాస్కర్, డాక్టర్ వేముల సదానందం, చిలుమోజు సాయికిరణ్, గడ్డం మనోజ్ కుమార్, అంబాల శివనాద్ గౌడ్, తాళ్లపల్లి లక్ష్మణ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రాజేష్ ఠాగూర్ జన్మదిన వేడుకలు



జమ్మికుంట ఆగస్ట్ 05 (ప్రజామంటలు):
భారతీయ జనతా పార్టీ కరీంనగర్ జిల్లా ఎస్సీ మోర్చా కార్యదర్శి రాజేష్ ఠాకూర్ గారి జన్మదినం సందర్భంగా జమ్మికుంట లోని స్థానిక స్పందన అనాధాశ్రమంలో పిల్లలతో పుట్టినరోజు వేడుక జరుపుకోవడం జరిగింది. అనంతరం పిల్లలకు స్వీట్స్ పంపనీ చేయడం జరిగింది. రాజేష్ ఠాకూర్ భారతీయ జనతా పార్టీ లో ఉంటూ ప్రజలకు సేవ చేయడం ప్రజలకోసం పోరాటాలు చేయడం తన తండ్రి సీనియర్ నాయకులు దివంగత రవి ఠాకూర్ గారి అడుగుజాడల్లో నడుస్తూ ప్రస్తుతం పార్టీలో జిల్లా స్థాయిలో ఉండడం వారి తండ్రి గారికి నిదర్శనం. ఈ కార్యక్రమంలో దొంతుల రాజ్ కుమార్, మోతే స్వామి, తూడి రవిచంద్ర రెడ్డి, ఇటుకల స్వరూప, రాకేష్ ఠాగూర్, తాటి కంటి మల్లేశం, ఇల్లందుల శ్రీనివాస్, కనుమల్ల లక్ష్మి, కొండ్లె సులోచన, ఎండి ఫీర్ మహమ్మద్, పర్లపల్లి సమ్మయ్య, మోతే అర్జున్, ఎండి అఫ్రజ్ పిల్లలు తదితరులు పాల్గొన్నారు.



ఎస్సీ వర్గీకరణపై ఇటీవల సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుపై పలు అభ్యంతరాలు ఉన్న దృష్ట్యా అట్టి అభ్యంతరాలను రాష్ట్రపతి దృష్టికి తీసుకెళ్లాలని జనగామ జిల్లా అడిషనల్ కలెక్టర్ పింకేశ్ కుమార్ ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి ఆధ్వర్యంలో మాల మహాసభ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాష్ట్ర రాజకీయ వ్యవహారాల ఇంచార్జి తాటి కుమార్ వినతిపత్రం అందజేత. పాల్గొన్న మాల నేతలు గునుగంటి నరేష్, గద్ద సాయి, గునుగంటి చంద్రశేఖర్,, మద్దెల కార్తీక్, శెట్టి శ్రీనివాస్, గుణుగంటి నర్సింగ్, పల్లె హరీష్.

# బౌద్ధ నగర్ లో స్వచ్ఛదనం-పచ్చదనం



సికింద్రాబాద్ ఆగస్ట్ 05 (ప్రజామంటలు):
సికింద్రాబాద్ బౌద్ధ నగర్ డివిజన్ లో సోమవారం స్వచ్ఛ ధనం– పచ్చదనం కార్యక్రమాన్ని జిహెచ్ఎంసి డిప్యూటీ కమిషనర్ సుభాష్ ప్రారంభించారు ఈనెల ఐదు నుంచి తొమ్మిదవ తేదీ వరకు ఈ కార్యక్రమం కొనసాగుతుందని ఆయన తెలిపారు ఈ సందర్భంగా స్థానికులకు కార్పొరేటర్ కంది శైలజ తో కలిసి మొక్కలను పంపిణీ చేశారు బస్తీల్లో పారిశుద్ధ్యం కాపాడడంలో అందరూ బాధ్యత తీసుకోవాలని కోరారు అలాగే ప్రతి ఒక్కరు తమ తమ ప్రాంతాల్లో మొక్కలను నాటాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో కార్పొరేటర్ కంది శైలజ, డాక్టర్ ఎలిజబెత్ రాణి, ఏఎంసి ఒమర్, జిహెచ్ఎంసి సిబ్బంది, స్థానికులు పాల్గొన్నారు.



# బోనాల జాతర నేపథ్యంలో అధికారుల స్పెషల్ డ్రైవ్

సికింద్రాబాద్ ఆగస్ట్ 05 ( ప్రజామంటలు):
ఈనెల 11, 12 తేదీల్లో బన్సీలాల్ పేట డివిజన్ లో జరగనున్న ఆషాడ మాసం బోనాల జాతర సందర్భంగా సోమవారం జిహెచ్ఎంసి సిబ్బంది ఆయా ఆలయాల వద్ద ఏర్పాట్లను ప్రారంభించారు. ఇటీవల మాజీ మంత్రి , స్థానిక ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ ను కలిసిన డివిజన్ బీఆర్ఎస్ ప్రెసిడెంట్ ఎల్ వెంకటేశం రాజు తదితరులు బోనాల ఉత్సవాల ఏర్పాట్ల గురించి వినతిపత్రం అందజేశారు. ఎమ్మెల్యే ఆదేశాలతో సోమవారం జిహెచ్ఎంసి సిబ్బంది డివిజన్లోని ఆలయాలు, బస్తిలో సందర్శించి పనులను ప్రారం భించారు. కార్యక్రమంలో డివిజన్ బి ఆర్ ఎస్ అధ్యక్షుడు ఎల్ వెంకటేశం రాజు, రైలు కళారంగ్ బస్తి అధ్యక్షుడు జావిద్, బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు నాగులపల్లి మల్లేష్ శివకుమార్ కళ్యాణ్ బస్తి నాయకులు పాల్గొన్నారు.

# ఎల్కతుర్తి మండలంలో స్వచ్ఛదనం పచ్చదనం

ఎల్కతుర్తి ఆగస్ట్ 05 (ప్రజామంటలు):
ఎల్కతుర్తి మండల కేంద్రంలో జరిగినటువంటి స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో భాగంగా ఎల్కతుర్తి పంచాయతీరాజ్ శాఖ అధికారురుల ఆధ్వర్యంలో ఎల్కతుర్తి చింతలపల్లి గ్రామ ప్రజలకు అవగాహన కలిగించే విధంగా ర్యాలీ నిర్వహించిన అధికారులు, విద్యార్థులు, స్వయం సహాయక సంఘాల మహిళలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు. స్వచ్ఛదనం పచ్చదనం అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న హనంకొండ జిల్లా పరిషత్ సీఈఓ ఎం. విద్య లత మాట్లాడుతూ.... స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమం మన గ్రామం, పరిసర ప్రాంతాలు మరియు పాఠశాల పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉంటే మలేరియా డెంగ్యూ చికెన్ గున్యా బోధవ్యాధి మెదడు వ్యాపు మొదలగును వ్యాధులను అరికట్టేల విధిగా చెట్లు నాటి కాలుష్య ని వరించేందుకు కృషి చేయాలని కాబట్టి వీటన్నిటి గురించి ఇంకా ఎక్కువ అవగాహన పెంచి అందరి ఇళ్లల్లో కూడా దొమ్మల బెడద లేకుండా, పూలకుండీలు తదితర పాత్రలలో నీరు నిలవ లేకుండా చూసుకోవాలి. కార్యక్రమం ముఖ్య ఉద్దేశం అందరు కూడా కార్యక్రమంలో ఈ 5 రోజులు మీరు ముందుండి మీ ఇంటి చుట్టుపక్కల ఉన్న వాళ్ళందరికీ కూడా ఇది తెలియచేసి వాలంటీర్స్ కానీ పిల్లలు కానీ ప్రజలు ముందుకు వచ్చి సహకారం అందిస్తే కార్యక్రమం విజయవంతం అవుతుంది అని అన్నారు ఇట్టి కార్యక్రమంలో జిల్లా పరిషత్ సీఈఓ విద్యలత, స్పెషల్ ఆఫీసర్ నాగేశ్వర్ రావు, ఎంపీడీఓ విజయ్ కుమార్, ఎంపీఓ విమల, గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ అనుముల హేమలత, కస్తూరిభాయ్ ప్రిన్సిపాల్ పల్లె అనిత దేవి, పంచాయరాజ్ ఇంజనీర్ శిరీష ఏఈ ఉమామహేష్ , గ్రామ కార్యదర్శి తిరుపతి, వివిధ పాఠశాల ల విద్యార్థులు, పంచాయత్ సిబ్బంది, అంగన్వాడి టీచర్ లు, విద్యార్థి విద్యార్థినిలు వివిద పార్టీ ల నాయకులు ప్రజలు పాల్గొనగా పంచాయరాజ్ డిప్యూటీ ఇంజనీర్ శిరీష, ఏఈ ఉమామహేష్ క్షేత్ర స్థాయీ లో పర్యటించి సమస్య లు అడిగి తెలుసుకున్నారు.



# సాంప్రదాయ రీతిలో శ్రావణ సోమవారం వేడుకలు

(రామ కిష్టయ్య సంగన భట్లు)

ధర్మపురి ఆగస్ట్ 05 (ప్రజామంటలు):
సనాతన సాంప్రదాయాలకు నిలయమై, పలు దేవాలయాల సముదాయంతో విరాజిల్లుతున్న ధర్మపురిలో శ్రావణ మాస తొలి దినం ప్రథమ సోమవార వేడుకలు సాంప్రదాయ రీతిలో ఘనంగా జరిగాయి. హిందువులకు పరమ పవిత్రంగా భావించబడే శ్రావణంలో క్షేత్రంలో నెలరోజుల పాటు ప్రత్యేక కార్యక్రమాలు జరుగ నుండగా, సోమవారం పవిత్ర దినంగా భావించ బడుతుంది.

"పరమ పవిత్రం... శ్రావణ సోమవారం".

శ్రావణమాసం హిందువులకు పరమ పవిత్ర మైనది కాగా, శ్రావణ సోమవారం విశిష్టమైనది. లోకేశ్వరుడు అభయంకరుడైన కని శ్రావణ మాసం అందునా ప్రత్యేకించి, సోమవారం మహన్యాస పూర్వక రుద్రాభిషేకంతో పూజిస్తే శివసా యుజ్యం పొందగలని పురాణాలు విశదీకరిస్తున్నాయి. న్యాసము అనగా ఐక్యము చేసుకోవడం. పూజకు పూర్వం రుద్రుడిని, లింగంలో నిలుపుకుని, తాను రుద్రుడై, ఆ రుద్రుడిని అభిషేకించాలి. అందులకై మహన్యాస పూర్వక రుద్రాభిషేకంతో, కనీసం శ్రావణ సోమ వారమైన శివుని పూజించి, నిరాహారం, ఉప వాసం లేక ఏకభుక్తం చేయాలి. ద్వాదశ మాసాల్లో శ్రావణం, అందునా సోమవారం అత్యంత శ్రేష్ఠమైన దినం. ఈ నేపథ్యంలో శ్రావణ తొలి సోమవారం క్షేత్రం భక్తజనంతో కిటకిటలాడింది. శివకేశవులు నిలయ మైన ధర్మపురి క్షేత్రానికి పర్వదిన సందర్భంగా సుదూర ప్రాంతాలనుండి, ఉదయా త్పూర్వం నుండే ఏతెంచిన భక్తులతో పాటు, స్థానిక సాంప్రదాయా చరణ పరులు భారీ వర్షాలను లెక్క చేయక, గోదావరి లో మంగళ స్నానాలు ఆచరించి, వివిధ దేవాల యాలలో దైవ దర్శనాలు చేసుకున్నారు. శ్రావణ సోమవారం సందర్భంగా, క్షేత్రంలోని శ్రీరామ లింగేశ్వర, అక్కపెల్లి రాజేశ్వర ఆలయాలలో, మార్కండేయ మందిరంలో, వాడవాడలలో గల శివ పంచాయతనాల యందు మహన్యాస పూర్వక రుద్రాభిషేకం, సకృతావర్తన రుద్రాభిషే ప్రత్యేక పూజలు, సహస్ర నామ పారాయణాది కార్యక్రమాలను సాంప్రదాయ వేదోక్తరీతిలో కన్నుల పండువగా, భక్తి ప్రపత్తులతో నిర్వహించారు. శ్రీయోగానంద, ఉగ్ర లక్ష్మీ నారసింహ, శ్రీవేంకటేశ్వర, ఆంజనేయ, యమ ధర్మరాజు, వేణుగోపాల, శ్రీరామ, దత్తాత్రేయ, శ్రీసాయి బాలాజీ, గౌతమేశ్వర ఆలయాలలో అర్చకులు ప్రత్యేక అర్చనలు గావించారు. దేవస్థాన అంతర్గత శ్రీరామలింగేశ్వర ఆల యంలో, దేవస్థానం ఈఓ శ్రీనివాస్, సూపరిం టెండెంట్ కిరణ్, సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో, సిబ్బంది పర్యవేక్షణలో, వేద పండితులు బొజ్జా రమేశ్ శర్మ, ముత్యాల శర్మ, పాలెపు ప్రవీణ్ శర్మ, ఆలయాల అర్చకులు దేవళ్ళ విశ్వనాథ శర్మ, శ్రావణ శాశ్వత నిధి ప్రత్యేక పూజాదులు నిర్వహిం చారు. శ్రీ అక్కపెల్లి రాజేశ్వ రాలయంలో అర్చకులు బూస ప్రవీణ్, జన మంచి శ్రీనివాస్, వేదవిదులు రుద్రాభిషేకాలు, శాశ్వతనిధి పూజలు జరిపారు.





## జీడి రమేష్ కు డాక్టరేట్



జనగామ ఆగస్ట్ 05 (ప్రజామంటలు):
జనగామ జిల్లా పల్లగుట్ట గ్రామానికి చెందిన జీడి రమేష్ కు డాక్టరేట్ ప్రధానం చేశారు. కీ.శే. జీడి ఎల్లమ్మ వెంకటయ్యల చిన్న కుమారుడు, కాకతీయ యూనివర్సిటీ పీహెచ్డీ స్కాలర్ జీడి రమేష్, కాకతీయ యూనివర్సిటీ తెలుగు విభాగంలో "కెకె రంగనాథాచార్యుల రచనలు- ఒక అధ్యయనం" అనే అంశంపై ఆచార్య ఏటూరు జ్యోతి పర్యావేక్షణలో పరిశోధన చేసి విలువైన సిద్ధాంత గ్రంథాన్ని యూనివర్సిటీకి సమర్పించారు. ఈ సందర్భంగా కేయూ పరీక్షల నియంత్రణాధికారి ప్రొఫెసర్ ఎస్ నర్సింహాచారి జీడీ రమేష్ కు డాక్టరేట్ ప్రధానం చేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా జీడి రమేష్ మాట్లాడుతూ.... నిరుపేద దళిత కుటుంబంలో పుట్టి పెరిగి, ఆర్థిక ఒడిదొడుకుల మధ్య పిహెచ్డి పూర్తి చేయడం సంతోషంగా ఉందన్నారు. "ఆధునిక తెలుగు సాహిత్య విమర్శకులైన కెకెఆర్ తన సాహిత్యం ద్వారా తెలుగు సాహిత్యానికి చారిత్రక భూమికను, తాత్వికతను, హేతుబద్ధతను, అన్నింటికంటే ముఖ్యంగా వాస్తవికతను అందించారు. అలాంటి గొప్ప సాహిత్య విమర్శకుడి రచనలపై మొట్టమొదటగా పరిశోధన చేసే అవకాశం రావడం అదృష్టంగా భావిస్తున్నానన్నారు. ఈ సందర్భంగా జీడి రమేష్ ను ఆచార్యులు, పరిశోధకులు, మిత్రులు అభినందించారు.



**జగిత్యాల జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ కటారి చంద్రశేఖర రావు సోదరుడు కటారి సత్యనారాయణ రావు ఇటీవల గుండెపోటుతో మరణించగా ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి సోమవారం కటారి చంద్రశేఖర్ రావు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. వెంట మాజీ సర్పంచ్ శనిగరపు మల్లేశం, బలభక్తుల కిషన్, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు తాండ్ర సురేందర్, కార్యకర్తలు తదితరులున్నారు.**



**జనగామ జిల్లా లింగాలఘనపురం మండలం కుందారం గ్రామములో తల్లిపాల వారోత్సవాల సందర్భంగా ఐసిడిఎస్ సూపర్వైజర్ పుష్ప ఆధ్వర్యంలో ర్యాలీ తల్లిపాల ప్రాముఖ్యత పై అవగాహన సదస్సు. పాల్గొన్న అంగన్వాడీ టీచర్లు సరళ దేవి, శాంత కుమారి, ఉమారాణి, ఎలేంద్ర,గర్భిణీలు బాలింతలు, తల్లులు.**



## ముత్తారం త్రికూటేశ్వర ఆలయంలో సామూహిక పారాయణం

భీమదేవరపల్లి ఆగస్ట్ 05 (ప్రజామంటలు):
మండలంలోని అతి ప్రాచీన కాకతీయుల కట్టడం ముత్తారం త్రికూటేశ్వర ఆలయంలో శ్రావణమాసం పురస్కరించుకొని 40 మంది మహిళా భక్తులచే పారాయణం నిర్వహించారు. ఆలయ అర్చకులు హరీష్ చారి ఆధ్వర్యంలో శివునికి అభిషేకాలు, పూజలు నిర్వహించారు. దేవాలయంలో ప్రతినెల ప్రత్యేక పూజలు, హెూమ కార్యక్రమాలు నిర్వహిస్తారు. శ్రావణమాసంలో మొదటి సోమవారం సందర్భంగా లలితా పారాయణం, సౌందర్యలహరి శివుని అష్టోత్తరాలు, సహస్ర శివనామ స్మరణ చేశారు. ఈ సందర్భంగా హుస్నాబాద్ కు చెందిన మహిళా భక్తులు హేమలత, మాధవి, రజిని, వనజ, రాణి, రాధ, లావణ్య, తిరుమల ఆధ్వర్యంలో ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం పారాయణాన్ని నిర్వహించారు.

## తల్లిపాల వారోత్సవాలు

గొల్లపల్లి ఆగస్ట్ 05 (ప్రజామంటలు):
మండలములోని ఇస్రాజ్ పల్లె గ్రామంలో తల్లిపాల వారోత్సవాలలో భాగంగా తల్లిపాల ప్రాముఖ్యతను తల్లులకు వివరించారు. అలాగే తల్లిపాలు పిల్లలకు పట్టించాలని తల్లులకు తెలియజేశారు. ఆరు నెలల వయసు పూర్తిగా నిండే వరకు కేవలం తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని ఇతర ద్రవపదార్థాలు బిడ్డకు ఇవ్వకూడదని తల్లులకు తెలియజేశారు. పిల్లల బరువులు, గృహ సందర్శనలు చేయడం వంటి కార్యక్రమంలో అంగన్వాడీ సూపర్వైజర్ జ్యోతి, పంచాయితీ సెక్రెటరీ సౌమ్య, అంగన్వాడీ టీచర్ సత్య, ఆశ లక్ష్మి, ఆయా తల్లులు పిల్లలు పాల్గొన్నారు





# ప్రపంచం ముంగిట్లో "ప్లాస్టిక్ ముప్పు"

జనగామ ఆగస్ట్ 05 (ప్రజామంటలు):
నేడు ప్రపంచం ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యల్లో ప్లాస్టిక్ కాలుష్యం ఒకటి ప్లాస్టిక్ అనేది పునరుద్ధరించలేని వనరు దీన్ని నిషేధించకపోతే మానవ మనుగడకు ముప్పు వాటిల్లుతుందని జనగామ 4వ వార్డ్ కౌన్సిలర్ మంత్రి సుమలత శ్రీశైలం పేర్కొన్నారు. సోమవారం స్థానిక అర్బన్ రెసిడెన్షియల్ పాఠశాల విద్యార్థులు ఉపాధ్యాయులు మహిళా సంఘం కార్యకర్తలు మున్సిపాలిటీ సిబ్బంది ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించిన అనంతరం పాఠశాల ప్రత్యేక అధికారి ఏ శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో మాట్లాడుతూ ఈనెల 5వ తారీకు నుండి 9వ తారీకు వరకు ప్రభుత్వం స్వచ్ఛదనం- పచ్చదనం కార్యక్రమాన్ని విజయవంతం దిశగా అమలు చేయాలని పట్టణం ప్రాంత ప్రజలు ముందుకు రావాలని కోరారు. ప్రజలు చుట్టుపట్టు ప్రాంతాలను పరిశు భ్రంగా ఉంచుకోవాలని అన్నారు. అలాగే సీజనల్ వ్యాధులు రాకుండా పరిసర ప్రాంతాలను శు భ్రంగా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు .స్వచ్ఛమైన ఆహారం తీసుకోవాలన్నారు ప్లాస్టిక్ రహిత వార్డుగా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు అనంతరం పాఠశాలలో పాఠశాల పారిశుద్ధ్యం తోటల పెంపకం వ్యక్తిగత పరిశుభ్రత సీజన్ వ్యాధులు ప్లాస్టిక్ వాడకం వల్ల కలిగే దుష్పరిణామాలపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ నాలుగో వార్డు ప్రత్యేక అధికారి సంధ్యారాణి మహిళా సంఘం అధ్యక్షులు మనీ, ఆర్ పి కవిత పాఠశాల సిబ్బంది లక్ష్మి, దస్తగిరి, భాస్కర్ మల్లేశం, సతీష్ తదితరులు ఉన్నారు.



## పెండింగ్ బిల్లులు విడుదల చేయాలనీ సూపర్డెంట్ కు వినతి పత్రం అందజేసిన మాజీ సర్పంచులు

గొల్లపల్లి ఆగస్ట్ 05 (ప్రజామంటలు):
గొల్లపల్లి మండలంలోని పలు గ్రామాల్లో చేసిన అభివృద్ధి పనులకు సంబందించిన పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలనీ సోమవారం రోజు మండలంలోని మాజీ సర్పంచులు ఎంపీడీఓ కార్యాలయంలో నిరసన కార్యక్రమం చేపట్టి అనంతరం సూపర్డెంట్ రవీందర్ రావు కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ ల ఫోరం మండల అధ్యక్షుడు నేరెళ్ల గంగారెడ్డి మాట్లాడుతూ.. గ్రామాల్లో చేసిన అభివృద్ధి పనులకు సంబంధించి పెండింగులో ఉన్న బిల్లులను వెంటనే విడుదల చేయాలనీ గ్రామ అభివృద్ధి పనులకై అప్పులు తెచ్చి మరి గ్రామాలను అభివృద్ధి చేస్తే, తీరా బిల్లులు రాక అప్పుల బాధతో ఎంతోమంది సర్పంచులు ఇప్పటికే ఆత్మ హత్యలకు పాల్పడ్డారని కాబట్టి ప్రభుత్వం వెంటనే స్పందించి పెండింగ్ లో ఉన్న బిల్లులను విడుదల చేయాలని కోరారు. ఈ కార్యక్రమం మాజీ సర్పంచ్ లు నల్ల శ్యామ్,అలిశెట్టి రవీందర్ , క్యాతం అనంతరెడ్డి, సిద్దెంకి నర్సయ్య, ఎరవేణి రమేష్,కందుకూరి సత్తయ్య,నగేష్,శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా భాగస్వామ్యం తోనే స్వచ్ఛదనం పచ్చదనం

## మున్సిపల్ చైర్పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్




జగిత్యాల ఆగస్ట్ 05 (ప్రజామంటలు):

ప్రజల భాగస్వామ్యంతో స్వచ్ఛదనం పచ్చదనం నేటి నుంచి ప్రారంభిస్తున్నట్లు మున్సిపల్ చైర్పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ అన్నారు. సోమవారం ప్రభుత్వం ఈనెల 5నుంచి 9 వరకు నిర్వహించనున్న స్వచ్ఛదనం-పచ్చ దనం కార్యక్రమాన్ని జిల్లా కేంద్రంలో కొత్త బస్టాండ్ వద్ద ర్యాలీ ప్రారంభించి మినీ స్టేడియం వరకు సాగింది. స్వచ్ఛదనం పచ్చదనం విజయవంతం చేసే దిశగా అధికారులు సమన్వయంతో కృషి చేయాలని మున్సిపల్ చైర్ పర్సన్ పేర్కొన్నారు. ప్రతిరోజు శానిటేషన్, ప్లాంటేషన్ కార్యక్రమాలు జర గాలని, ప్లాస్టిక్ కవర్లు, బాటిళ్లు వంటి వాటిని మనం వాడకుండా మిగిలిన వారందరికీ ఆదర్శంగా నిలవాలన్నారు. వ్యక్తిగత పరిశుభ్రత, సీజనల్ వ్యాధులు, ప్లాస్టిక్ వినియోగంతో కలిగే దుష్పరిణామాలపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ప్రభుత్వ సంస్థలు, పాఠశాలలు, అంగన్‌వాడీలు, వసతి గృహాలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, బస్టాండ్‌లలో పారిశుధ్యం పనులతో చేపట్టడంతో పాటు, ప్రతీ శుక్రవారం డ్రైడేగా పాటిస్తూ మురుగు కాలువలను శుభ్రం చేయించాలని ఆదేశించారు. నీరు నిలిచిన ప్రాంతాల్లో అయిల్‌బాల్స్ వేసి దోమల వృద్ధిని అరికట్టాలన్నారు. 'స్వచ్ఛ దనం-పచ్చదనం' కార్యక్రమంపై విద్యార్థులకు వ్యా సం, పద్యం, గేయాల రచన పోటీలు నిర్వహించి, విజేతలకు బహుమతులు అందించాలని సూచిం చారు. వన మహోత్సవంలో భాగంగా పట్టణాల్లో అధికసంఖ్యలో మొక్కలు నాటేందుకు ప్రత్యేక చర్య లు తీసుకోవాలన్నారు. మున్సిపాలిటీల్లో నిర్వహించే కార్యక్రమానికి ప్రజాప్రతినిదులు, యువజన సంఘాలు, మహిళా సంఘాలు, స్వచ్ఛంద సంస్థలు, అధి కారులు పాల్గొనడంతో పాటు ప్రజలను భాగస్వా మ్యం చేసి కార్యక్రమాన్ని విజయతానికి కృషి చేయాలన్నారు. వన మహోత్సవంలో మొక్కలు నాటి సంరక్షించాలి. పర్యావరణ పరిరక్షణకు ప్రతీ ఒక్కరు కృషి చేయాలని మున్సిపల్ చైర్ పర్సన్ అన్నారు. వన మహోత్సవంలో భాగంగా జిల్లా కేంద్రంలో వివేకానంద స్వామి మినీ స్టేడియంలో వాకర్స్ అసోసియేషన్ సభ్యులతో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ%ొ%. మొక్కలతోనే మానవ మనుగడ సాధ్యమ వుతుందని, మొక్కలు నాటి సంరక్షించాలని సూచించారు. మొక్కలతోనే మానవ మనుగడ సాధ్యమ వుతుందని, మొక్కలు నాటి సంరక్షించాలని సూచించారు. ప్రకృతిని కాపాడుకునే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని పేర్కొన్నారు. మనం చెట్ల యొక్క ప్రాముఖ్యతను చిన్ననాటి నుంచి పాఠ్యపుస్తకాల్లో చదువుకున్నాం. ఇప్పుడు ఉన్నా పరిస్థితుల్లో అంతరించిపోతున్న అడవులను కాపాడే బాధ్యత ప్రతీ ఒక్కరి పై ఉంది అని అన్నారు. చెట్లను పెంచడం వలన స్వచ్ఛమైన గాలి లభిస్తుంది అని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న వనమహోత్సవం కార్యక్రమంలో ప్రతి ఒక్కరు భాగ్యస్వామ్యం కావాలి. రాష్ట్ర ప్రభుత్వం అటవీ సంపదను కాపాడుకోవడానికి చర్యలు తీసుకుంటుంది అని వెల్లడించారు. రానున్న రోజుల్లో నీడను ఇచ్చే చెట్లతో పాటు, వన్యప్రాణులకు పండ్లు, ఫలాలు ఇచ్చే చెట్లను పెంచుతాం అని అన్నారు. స్వచ్ఛమైన గాలిని పీల్చడం వలన అనారోగ్యం బారిన పడకుండా ఆరోగ్యంగా ఉంటారు. వన మహోత్సవంలో నాటిన మొక్కలను కాపాడే బాధ్యత మన అందరి బాధ్యత అని తెలిపారు. జగిత్యాల పట్టణంలో ప్రతి కాలనిలో పచ్చదనంతో పాటు ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించేల మొక్కలు, పూల చెట్లను నాటాలి అని ప్రజలకు సూచించారు. ప్రతి ఒక్క పౌరుడు బాధ్యతగా మొక్కలు నాటి వాటి సంరక్షణ చేపట్టాలి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్లు, వాకర్స్ అసోసియేషన్ సభ్యులు, పలు స్కూల్ విద్యార్థులు, ఎన్సీసీ బృందం, మున్సిపల్ అధికారులు మరియు సానిటేషన్ సిబ్బంది పాల్గొన్నారు.







# జర్నలిస్టుల నిరసన దీక్షకు వివిధ సంఘ నాయకుల మద్దతు

జగిత్యాల ఆగస్ట్ 05 (ప్రజామంటలు):

జిల్లా కేంద్రంలో గత మూడు రోజుల నుండి ఇళ్ల స్థలాల సాధన కోసం చేస్తున్న జర్నలిస్టుల నిరసన దీక్షకు సోమవారం మధ్యాహ్నం సంఘీభావం తెలిపిన బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పడాల తిరుపతి జిల్లా బీసీ నాయకులు మరియు మాల మహానాడు నాయకులు ప్రైవేట్ స్కూల్ యజమానుల సంఘం (ట్రస్మా) తదితరులు సంఘీభావం తెలిపి జర్నలిస్టులకు ప్రభుత్వం ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలు చొరవ తీసుకొని ఇళ్ల స్థలాలను జర్నలిస్టులకు కేటాయించాలని వారు డిమాండ్ చేశారు. జర్నలిస్ట్ దీక్షకు పూర్తి మద్దతు ఉంటుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి మునిపట్ల లక్ష్మీనారాయణ, బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పడాల తిరుపతి, ట్రస్మా నాయకులు రవి ప్రసాద్, తదితరులు మాజీ సర్పంచుల సంఘం నాయకులు బాలముకుందం ఉన్నారు.



# అర్హులైన జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలి

### జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలి - దీక్షకు బీసీ నాయకుల సంపూర్ణ మద్దతు




జగిత్యాల ఆగస్ట్ 05 (ప్రజామంటలు):

జగిత్యాల జిల్లా కేంద్రంలో జర్నలిస్టులకు ఇళ్లస్థలాలు కేటాయించాలని మరియు జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలని గత మూడు రోజుల నుండి చేస్తున్నటువంటి దీక్షకు సంపూర్ణ మద్దతు బీసీ నాయకులు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి మునిపట్ల లక్ష్మీనారాయణ, బీసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు జీకూరి శ్రీహరి,బిసి యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు కొక్కు గంగాధర్, బీసీ యువజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అనుమల్ల సంజయ్ సామ్రాట్,బి.సి యువజన సంఘం జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ తిరుపురం రాంచందర్, బి.సి సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు మారిశెట్టి సూర్యప్రకాష్, బి.సి సంక్షేమ సంఘం నియోజకవర్గ అధ్యక్షురాలు బండపెల్లి మల్లీశ్వరి, బిసి సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు గుంటి గంగారాం, బిసి సంక్షేమ సంఘం పట్టణ అధ్యక్షుడు రాపర్తి రవి, యూత్ కో-ఆర్డినేటర్ హృషికేష్, బిసి నాయకులు తదితరులు పాల్గొన్నారు. బీసీ నాయకులు జగిత్యాల జిల్లా కమిటీ సంపూర్ణ మద్దతు తెలియజేశారు.

# బాలుడి కిడ్నాప్ ఉదంతంలో వాస్తవం లేదు

## జగిత్యాల టౌన్ ఎస్.ఐ. తిరుపతి



జగిత్యాల ఆగస్ట్ 05 (ప్రజామంటలు):

పట్టణంలో ఆదివారం సాయంత్రం జరిగిన బాలుడి కిడ్నాప్ ఉదంతంలో వాస్తవం లేదని జగిత్యాల టౌన్ ఎస్ఐ. తిరుపతి తెలిపారు. ఈ సందర్భంగా ఆదివారం రోజు జరిగిన సంఘటన బాలుడి కిడ్నాప్ ఉదంతంలో వాస్తవం లేదు. ఆ వ్యక్తి పేరు నవీన్ అని వరంగల్ కు చెందిన వ్యక్తి అతను గత కొంత కాలంగా జగిత్యాల పట్టణంలో న్యూ బస్టాండ్ లో ఉంటూ పేపర్లు ఏరుకుంటూ ఖాళీ బాటిల్ లు ఏరుకుంటూ జీవిస్తున్నాడని ఆదివారం రోజు కూడా మధ్యాహ్నం గంజ్ లో ఒక చావుకార్యం దగ్గర భోజనం చేసి పేపర్లు ఏరుకుంటూ హాజరీ మహాళా వైపు వెళ్తుండగా రూమన్ అనే వ్యక్తి నవీన్ ను అనుమానంతో పోలీస్ స్టేషన్కు కు తీసుకు వచ్చి అప్పగించగా ఎంక్వయిరీ అనంతరం రూమన్ అనే వ్యక్తి చెప్పగా నిజ నిర్ధారణకై నవీన్ నుండి అన్ని వివరాలు సేకరించి నవీన్ చెప్పిన విషయాలు నమ్మశక్యంగా ఉండడంతో నవీన్ ను సోమవారం మధ్యాహ్నం ఒంటిగంటకు పంపించడం జరిగిందిని టౌన్ ఎస్.ఐ. తిరుపతి తెలిపారు.



సోమవారం జగిత్యాల పట్టణ కేంద్రం పాత బస్టాండ్ నుండి గొల్లపల్లి పోయే రోడ్డులో గత పక్షం రోజులుగా కురుస్తున్న వర్షాలతో రఘురాములకోట ఎక్స్ రోడ్డు వద్ద గుంత ఏర్పడగా, వాహనదారుల ఇబ్బందిని చూసి స్థానికంగా ఉండే కానిస్టేబుల్ విట్ట సంతోష్ చొరవ తీసుకొని ప్రత్యక్షంగా తనే ఇసుక, కంకర, సిమెంట్ కలిపి గుంతను పూడ్చివేశారు. అది చూసిన వాహనదారులు కానిస్టేబుల్ సంతోష్ ను అభినందించారు.

### గ్రీనరీ పెంపు లక్ష్యంగా స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమం

# విజయవంతం చేయాలి

## మండల ప్రజా పరిషత్ ప్రత్యేక అధికారి ఎల్. సాయిబాబా




గొల్లపల్లి ఆగస్ట్ 05 (ప్రజామంటలు):

పారిశుద్ధ్య నిర్వహణ, గ్రీనరీ పెంపు లక్ష్యంగా ప్రభుత్వం స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమాన్ని నిర్వహించారు. సోమవారం గొల్లపెల్లి మండల కేంద్రంలో మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమాన్ని మండల ప్రజా పరిషత్ అధికారి ప్రారంభించారు. అనంతరం ప్రభుత్వ పాఠశాల నుండి అవగాహన ర్యాలీ విద్యార్థుల తో ర్యాలీ నిర్వహించారు ప్రత్యేక అధికారి సాయిబాబా మాట్లాడుతూ పారిశుద్ధ్య నిర్వహణ గ్రీనరీ పెంపు లక్ష్యాలతో ప్రభుత్వం ఆగస్టు 5 నుంచి 9 వరకు స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమాన్ని అమలు చేస్తుందని అన్నారు. అందరు కలిసి ఎత్తున భాగస్వామ్యం చేయాలనే లక్ష్యంతో ముందస్తుగా ర్యాలీ చేపట్టామని తెలిపారు. స్వచ్ఛదనం - పచ్చదనం ర్యాలీలో పాఠశాల విద్యార్థులు, మహిళా సంఘాల పెద్ద ఎత్తున పాల్గొన్నారు, ఇంటికి వెళ్లిన తరువాత ఆ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, నీరు నిల్వ ఉండకుండా చూడాలని, గ్రీనరీ పెంచే దిశగా మొక్కలు నాటి వాటిని పూర్తి స్థాయిలో సంరక్షించాలన్నారు. నిర్దేశిత షెడ్యూల్ ప్రకారం స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమాలను ప్రతి రోజు ఉదయాన్నే పక్కాగా కార్యక్రమం నిర్వహించి గ్రామాల్లో ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తి స్థాయిలో నిషేధించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ ప్రత్యేక అధికారి ఎల్ సాయిబాబా పంచాయతీ కార్యదర్శి మధు, మహేశ్, ప్రధానోపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు అంగన్వాడీలు, టీచర్లు, సిఏలు ఆశ వర్కర్, పంచాయతీ సిబ్బంది అధికారులు, తదితరులు పాల్గొన్నారు..



జగిత్యాల పట్టణంలోని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి నివాసం, ఇందిరా భవన్ లో ఎమ్మెల్సీ జీవన్ ని నూతనంగా కమిటీ సదర్ గా బారి ఎన్నికయిన సందర్భంగా మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. నూతన ముస్లిం కమిటీ సదర్ బారి ని సన్మానించారు. ఎన్నికయిన బారి ని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.